

హిందూ సమాజం తమ దేవాలయాలను జాగ్రత్తగా చూసుకోగలదు. మన ఆలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలి. ఆంధ్రప్రదేశ్‌లోని హిందూ ఆలయాలను హిందూ సమాజానికి అప్పగించాలని కోరుతూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశాం. అందుకు తగిన ప్రణాళికతో కూడిన ప్రతిపాదనను అందజేశాం.

- మిలింద్ పరాండే, వీహెచ్‌పీ ప్రధాన కార్యదర్శి



సదస్సులో పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వీహెచ్‌పీ ప్రధాన కార్యదర్శి మిలింద్ పరాండే, టెంపుల్ కనెక్ట్, ఐటీసీఎక్స్ వ్యవస్థాపకుడు గిరేష్ వాసుదేవ్ కులకర్ణి తదితరులు



చర్చా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు



తమిళనాడులో అధికారంలోకి వచ్చే అవకాశాన్ని కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామి కల్పిస్తే, అక్రమ హెచ్‌ఆర్ అండ్ సీఈ చట్టం రద్దు చేస్తాం. 44,121 దేవాలయాలకు విముక్తి కలిగిస్తాం.

- అన్నామలై, తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు

హిందూ ఆలయాలకు
స్వాతంత్ర్యం కావాలి!
ఐటీసీఎక్స్-2025 రెండో రోజు సదస్సులో వక్తల ఉవాచ

సదస్సులో నేడు

ఐటీసీఎక్స్ 3వ రోజున సదస్సులు ఆలయ నిర్మాణం, సంరక్షణ, ఆలయ నిర్వహణలో స్థిరమైన పద్ధతులు, సమాజ అభివృద్ధిలో దేవాలయాల పాత్రపై జరుగుతాయి. రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొంటారు. ముగింపు కార్యక్రమంలో ఆలయ ఆధునికీకరణ, సంరక్షణ కోసం ప్రధాన కార్యక్రమాల ప్రకటనలు ఉంటాయి.

తిరుపతి, ఫిబ్రవరి18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాల నుంచి హిందూ ఆలయాలకు విముక్తి, సనాతన ధర్మ పరిరక్షణకు హిందూ సమాజం నడుం కట్టాలని తిరుపతిలో జరుగుతున్న అంతర్జాతీయ ఆలయాల సదస్సు (ఐటీసీఎక్స్-2025) పిలుపునిచ్చింది. తొలిరోజు ప్రారంభ సభలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆకాంక్షించిన అంశాలను రెండో రోజు మంగళవారం తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అన్నామలై, విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) జనరల్ సెక్రటరీ జనరల్ మిలింద్ పరాండే పునరుద్ఘాటించారు. విభిన్న అంశాలకు చెందిన ప్రదర్శనా స్టాళ్లతో, దేశం నలుమూలల నుంచి వచ్చిన ఆలయాల అధికారులు, సాధువులు, ఆధ్యాత్మిక వేత్తలతో మంగళవారం సందడిగా కనిపించింది. పురాతన జ్ఞానం, ఆధునిక ఆవిష్కరణల కలయికను అన్వేషించడానికి రెండో రోజు కార్యక్రమాలు సాంకేతిక నిపుణులు, ఆలయ నిర్వాహకులు, ఆధ్యాత్మిక నాయకులను ఒకచోట చేర్చాయి.



జనసమూహ నిర్వహణ కోసం కృత్రిమ మేధస్సును ఉపయోగించడం, డిజిటల్ చెల్లింపు పరిష్కారాలను అమలు చేయడం, సంప్రదాయ పద్ధతులను పరిరక్షిస్తూ భద్రతా వ్యవస్థలను మెరుగుపరచడంపై సెషన్‌లు దృష్టి సారించాయి. విశ్వహిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శి మిలింద్ పరాండే ఆవేశంగా చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. ఆలయ వ్యవస్థ ఎలా ఉండాలో వివరిస్తూ ఆయన చేసిన ప్రతిపాదన ఆలోచనాత్మకంగా సాగింది. బీజేపీ తమిళనాడు అధ్యక్షుడు అన్నామలై ఉద్వేగభరిత ప్రసంగం చేశారు. కోవిలూర్ మఠం 14వ పీఠాధిపతి నారాయణ దేశిక స్వామిగళ్, ఆలయ పునరుద్ధరణకు సమాజం గణనీయమైన కృషి చేయాల్సి ఉందంటూ, దేశ ఆర్థిక రంగంపై ఆలయాల ప్రభావం ఏమిటో వివరించారు. దాదాపు వంద దేవాలయాలతో కూడిన తమ ప్రతినిధి బృందం ఈ సమావేశంలో పాల్గొంటోందని చెప్పారు. సంప్రదాయ ఆవిష్కరణల కలయికను, సామాజిక ఆర్థిక పరివర్తన కేంద్రాలుగా దేవాలయాత పాత్రను మాజీ ఐఏఎస్ అధికారి సో సో మీనాక్షి సుందరం నొక్కి చెప్పారు.

సామాజిక సేవలో ఆలయాల పాత్ర ముఖ్యం

ప్యానెల్ చర్చలో సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ (షిర్డీ) మాజీ ఛైర్మన్ డాక్టర్ సురేష్ హవారే, వెలింగ్కర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ ఉదయ్ సలుంఖే నేటి కాలంలో ఆలయ విద్య ఆవశ్యకత గురించి చర్చించారు. ఈ సెషన్‌కు టెంపుల్ కనెక్ట్, ఐటీసీఎక్స్ వ్యవస్థాపకుడు గిరేష్ వాసుదేవ్ కులకర్ణి మోడరేటర్‌గా వ్యవహరించారు. హవారే మాట్లాడుతూ 'భక్తుల సంతృప్తి అత్యంత ముఖ్యమైనది. దేవాలయాలు వారికి అవసరమైన ఆధ్యాత్మిక అనుభవాన్ని అలాగే ఆరోగ్య సేవలు, వైద్య సహాయాలు, విద్యా సేవలను అందించాలి. భక్తులకు ఈ సేవలను దేవాలయాలు అందిస్తే, సమాజం ఎంతో అభినందిస్తుంది' అన్నారు. దేవాలయాలలో ఏఐ , వీఆర్ , ఫేస్ రికగ్నైజేషన్, ఎలక్ట్రానిక్ నిఘా, ఏకీకరణ ప్రాముఖ్యతను, దేవాలయాల దాన వ్యవస్థలో పారదర్శకతను కూడా ఆయన నొక్కి చెప్పారు.

టెక్-ఫార్వర్డ్ సెషన్‌లో ఐఐటీ తిరుపతి ప్రొఫెసర్లు అరుణ్ తంగిరాల, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంకు చెందిన డాక్టర్ కాళిదాస్ ఏటూరు, ఆహార ఉత్పత్తికి ఏఐని ఉపయోగించడం, పురాతన గ్రంథాలను సంరక్షించడం, క్రౌడ్‌సోర్సింగ్ నైపుణ్యం గురించి మాట్లాడి అందరి దృష్టిని ఆకర్షించారు. మైసూరు చాముండేశ్వరి శక్తిపీఠానికి చెందిన ఆర్ విద్యుల్లత ఎంతో ఉత్సాహంతో ప్రేక్షకులకు చాముండేశ్వరి ఆలయ చరిత్ర, పనితీరు, మైసూరు నవరాత్రి ప్రాముఖ్యత గురించి వివరించారు.



తమ చేతి ముద్రలు వేసి, తమ ఊర్లలోని దేవాలయాల పేర్లు రాసిన డెలిగేట్లు

పద్మావతి మహిళా వర్సిటీ వీసీగా ఉమ
● నేడు బాధ్యతల స్వీకరణ



తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ నూతన వీసీగా ఆచార్య వెన్నం ఉమ నియమితులయ్యారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జీఈ చేశారు. మూడేళ్ల పాటు ఆమె వీసీ పదవిలో కొనసాగనున్నారు. బుధవారం ఉదయం 10.30 గంటలకు బాధ్యతలు స్వీకరించనున్నారు. వీసీగా నియమితులైన ఉమకు మహిళా వర్సిటీ ఆరంభ కాలం నుంచీ నాలుగు దశాబ్దాలకుపైగా అనుబంధం ఉంది. ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషియల్ సైన్సెస్‌లో 1983లో ఎంఏ పూర్తి చేశారు. 1989-1992 మధ్య ఇంగ్లాండ్ కామన్‌వెల్త్ అకడమిక్ స్టాఫ్ స్కాలర్‌షిప్‌పై యూనివర్సిటీ ఆఫ్ ఈస్ట్ అంగిలియాలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. 1983 నుంచి మహిళా వర్సిటీలో అధ్యాపకురాలిగా పని చేస్తున్నారు. 2007-09 మధ్య సోషియల్ సైన్స్ లా, మేనేజ్‌మెంట్ స్కూల్ డీన్‌గా.. 2007-10లో సోషియల్ వర్క్ విభాగాధిపతిగా.. 2011-13 లో హాస్టల్స్ వార్డెన్‌గా.. 2013-14లో డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ (డీవోఏ) డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు. 2015 నుంచీ యూజీసీ నాక్ పీర్ టీం సభ్యురాలిగా కొనసాగుతున్నారు. 2016-2020 మధ్య రెక్టార్‌గా పని చేశారు. ఇన్‌చార్జి వీసీగానూ పనిచేశారు. 2014లో రాష్ట్ర ప్రభుత్వం నుంచీ ఉత్తమ అధ్యాపక అవార్డు, 2022లో ఎన్టీఆర్ సెంటెనరీ అవార్డు ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్ పురస్కారాన్ని పొందారు.

ప్రభుత్వానికి కృతజ్ఞతలు

పద్మావతి మహిళా యూనివర్సిటీ వీసీగా బాధ్యతలు అప్పగించిన సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు కృతజ్ఞతలు. అటు ప్రభుత్వం, ఇటు యూనివర్సిటీలోని ఉద్యోగులు, విద్యార్థుల సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తాను.

- ఆచార్య ఉమ, వీసీ, పద్మావతి మహిళా వర్సిటీ

నేడు తిరుపతికి మంత్రి లోకేశ్



తిరుపతి, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ బుధవారం తిరుపతి రానున్నారు. ఉదయం 9 గంటలకల్లా తిరుపతి టీడీపీ కార్యాలయం చేరుకుని మధ్యాహ్నం దాకా పార్టీ శ్రేణులతో సమావేశమవుతారు. కొంతకాలంగా పార్టీకి సరైన నాయకత్వం లేకపోవడం, నేతల నడుమ సమన్వయం, సహకారం లోపించడం వంటి కారణాలతో జిల్లా కేంద్రంలో పార్టీ పరిస్థితి దారీ తెన్నూ తెలియని స్థితికి చేరుకుంది. 2019 ఎన్నికల నుంచి ఇటీవల డిప్యూటీ మేయర్ ఎన్నిక వరకూ అనేక సందర్భాల్లో నాయకత్వ లోపం, పార్టీలో బలహీనతలు తేటతెల్లమయ్యాయి. దీనిపై పార్టీలో వివిధ స్థాయిల నుంచీ అధిష్ఠానానికి సమాచారం, ఫిర్యాదులు, వినతులు అందుతున్న క్రమంలో పార్టీ పరిస్థితిని లోతుగా సమీక్షించాలని లోకేశ్ నిర్ణయించినట్టు సమాచారం. అందులో భాగంగానే నేతలు, ముఖ్య కార్యకర్తలతో సమావేశం కానున్నారు. మధ్యాహ్నం 2 తర్వాత పద్మావతీ మహిళా వర్సిటీలో ఖేలో ఇండియా కార్యక్రమంలో భాగంగా నిర్మించిన మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం ప్రారంభిస్తారు. అక్కడి ఆడిటోరియంలో గంట పాటు విద్యార్థినులతో ముఖాముఖి నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటలకు ఐటీసీఎక్స్ సదస్సు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు. సాయంత్ర 6.30 గంటలకు తిరుగు ప్రయాణమవుతారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వర్

టెన్త్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు
● 164 కేంద్రాల్లో హాజరు కానున్న 28,656మంది విద్యార్థులు
● అధికారులతో కలెక్టర్ సమీక్ష

తిరుపతి(కలెక్టరేట్), ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. వచ్చేనెల 17 నుంచి 31వ తేది వరకు జరిగే ఈ పరీక్షలపై మంగళవారం కలెక్టరేట్‌లో ఆయన అధికారులతో సమావేశమయ్యారు. పరీక్షా పత్రాలు భద్రపరిచే కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతిరోజు ఉదయం 9.30 నుంచి 12.45గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. రెగ్యులర్, ప్రైవేటు కలిపి జిల్లాలో 164 కేంద్రాల్లో 28,656 మంది హాజరు కానున్నారని వివరించారు. మార్చి 3 నుంచి 15వ తేదీ వరకు జరిగే ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి 2,838మంది విద్యార్థులకు 14 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాలకు ఆర్టీసీ బస్సులు నడపాలని, మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో నరసింహులు, డీఈవో కేవీఎన్ కుమార్, ఆర్ఐవో ప్రభాకర్‌రెడ్డి, అదనపు కమిషనర్ చరణ్‌తేజ్‌రెడ్డి, డీఎంహెచ్‌వో బాలకృష్ణ నాయక్, డీపీవో సుశీలాదేవి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో తెప్పోత్సవ ఏర్పాట్లు



తిరుమలలోని శ్రీవారి పుష్కరిణిలో మార్చి 9 నుంచి 13వ తేదీ వరకు ఐదురోజుల పాటు తెప్పోత్సవాలు జరుగనున్నాయి. ఇందుకోసం టీటీడీ ఇంజినీరింగ్, వాటర్‌వర్క్స్ విభాగం ఏర్పాట్లను మొదలుపెట్టింది. ప్రస్తుతం తెప్పకు కిందభాగంలో నీటి డ్రమ్ములను, చెక్కలను అమర్చుతున్నారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

26న సాయిబాబా ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు

తిరుపతి(ఆటోనగర్) ఫిబ్రవరి18 (ఆంధ్రజ్యోతి): తిరుపతి-తిరుచానూరు మార్గంలోని శ్రీనివాసపురంలో ఉన్న షిర్డీ సాయి మందిరంలో ఈ నెల 26న శివ రాత్రి ఉత్సవాలు నిర్వహిస్తామని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త వేల్పుల గంగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 నుంచి 24 గంటలపాటు అభిషేకాలు,పూజలు, , జాగరణలు నిర్వహిస్తామ న్నారు. కాశీవిశాలాక్షి సమేత విశ్వేశ్వరస్వాములకు ప్రత్యేక అభిషేకాలు చేస్తామన్నారు. రుద్రాభిషేకం, హోమం, కల్యాణోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. రూ.516 చెల్లించి గోత్ర నామాలు నమోదు చేసుకోవాలని భక్తులకు ఆయన విజ్ఞప్తి చేశారు. మర్ని వివరాలకోసం భక్తులు 9000068674 నంబరులో సంప్రదించాలని ఆయన కోరారు.

వాటర్ ట్యాంకుకు మంచిరోజులు



తిరుపతి అర్బన్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): మంగళం క్వార్టర్స్‌లో పాతికేళ్లక్రితం నిర్మించిన వాటర్ ట్యాంకుకు ఎట్టకేలకు కొత్త కళ వచ్చింది. కొన్నాళ్లుగా శిథిలావ్యవస్థకు చేరుకున్న ఈ ట్యాంకుపై కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫోకస్ పెట్టారు. మంగళం-2 సచివాలయం కార్యదర్శి లావణ్య శ్రద్ధ తీసుకున్నారు. లీకేజీలు, ఊడిన పెచ్చులు, పగిలిన మెట్లు, మసకబారి ఉండడం గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 1.8 లక్షలు మంజూరయ్యాయి. పూర్తిస్థాయిలో మరమ్మతులుచేపట్టి, రంగులు వేశారు. ఈ ట్యాంకు నుంచి నిత్యం 500నివాసాలకు తాగునీరు సరఫరా అవుతోంది.



విమానాలు ఎగురుతూనే ఉన్నాయి!

తిరుమల క్షేత్రం మీదుగా మంగళవారం ఉదయం ప్రయాణిస్తున్న మరో విమానం.

-తిరుమల, ఆంధ్రజ్యోతి

మహాశివరాత్రికి పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టండి

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): మహా శివరాత్రి ఉత్సవాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టాలని దేవదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వినయ్‌చంద్ సూచించారు. మంగళవారం ఆయన జ్ఞానప్రసూనాంబ సమే త శ్రీకాళహస్తీశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఈనెల 21 నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి ఏర్పాట్లు పరిశీ లించారు. ఆలయంలో భక్తులు ప్రవేశించే, వెలుపలకు వచ్చే క్యూలైన్లను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దర్శనం కల్పించాలన్నారు. అంతకుముందు ఈవో బాపిరెడ్డి, వేదపండితులు వినయ్‌చంద్‌కు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధి వద్ద వేదపండితులు ఆయన్ను ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి, ఈఈ మురళి, ఏఈవో లోకేష్, ప్రోటోకాల్ ఏఈవో విద్యాసాగర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

సార్, ఆ పోలీసుల తీరు బాగోలేదు

- ఎస్పీకి మంచు మనోజ్ ఫిర్యాదు

తిరుపతి(నేరవిభాగం), ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): 'సార్.. భాకరాపేట పోలీసుల తీరు బాగాలేదు. సినీ నటుడైన నన్ను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తీసుకెళ్లి కనీస గౌరవం కూడా లేకుండా ప్రవర్తించారు' అంటూ మంగళవారం ఎస్పీ హర్షవర్ధనరాజును క్యాంపు కార్యాలయంలో కలిసి మంచు మనోజ్ ఫిర్యాదు చేశారు. సెలబ్రిటీ అని కూడా చూడకుండా తనను స్టేషన్‌లో ఎందుకు ఉంచారని ప్రశ్నించారు. దీనిపై విచారించి న్యాయం చేస్తానని ఎస్పీ చెప్పడంతో వెళ్లారు.

కాలినడక మార్గంలో తెలంగాణ భక్తుడి మృతి



వెంకటేష్ మృతదేహం

తిరుమల, ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): శ్రీవారి దర్శనార్థం కాలినడకన తిరుమలకు వస్తున్న ఓ తెలంగాణ భక్తుడు మంగళవారం గుండె పోటుతో మరణించాడు. రంగారెడ్డి జిల్లా, షాద్‌నగర్‌కు చెందిన వెంకటేష్(50) కుటుంబ సభ్యులు, సన్నిహితులతో కలిసి శ్రీవారిమెట్టు మార్గంలో మంగళవారం ఉదయం తిరుమలకు బయలుదేరాడు. 400వ మెట్టు వద్ద ఒక్కసారిగా చాతినొప్పితో కుప్పకూలిపోయాడు. వెంటనే చంద్రగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే వెంకటేష్ మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు.

ఖేలో ఇండియా ఇండోర్ స్టేడియం పరిశీలన



మహిళా యూనివర్శిటీలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

తిరుపతి(క్రీడలు/కలెక్టరేట్), ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ బుధవారం ప్రారంభించనున్న మహిళా వర్సిటీలోని ఖేలోఇండియా మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియాన్ని మంగళవారం సాయంత్రం కలెక్టర్ వెంకటేశ్వర్, శాప్ చైర్మన్ రవినాయుడు పరిశీలించారు. స్టేడియం పరిసరాలు, ఆడిటోరియంలో ఏర్పాట్లను చూశారు. ఈ కార్యక్రమంలో మహిళా వర్సిటీ వీసీ ఉమ, రిజిస్ట్రార్ రజని, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి సయ్యద్‌సాహెబ్, అర్బన్ తహసీల్దారు భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ సిబ్బందిపై ఎమ్మెల్యే ఆగ్రహం

- తన పేరిట వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు
- రైటర్లు, సిబ్బందిని గట్టిగా మందలింపు

తిరుపతి రూరల్, ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): తిరుపతి రూరల్ మండల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం అవినీతిమయంగా మారిందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. డాక్యుమెంట్ రైటర్లు ఇష్టారాజ్యంగా నగదు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. వచ్చిన నగదును కార్యాలయ అధికారులతో కలసి వాటాలుగా పంచుకుంటున్నారని కొందరు ఆరోపిస్తున్నారు. అధికారులతోపాటు స్థానిక ప్రజాప్రతినిధి కూడా వాటా ఇవ్వాలని వారు ప్రచారం చేస్తున్న క్రమంలో ఎమ్మెల్యే నాని మంగళవారం ఈ కార్యాలయాన్ని ఆకస్మికంగా సం ద ర్శించారు. సబ్‌రిజిస్ట్రార్ విజయ్‌కుమార్ తోపాటు కార్యాలయ సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్లని గట్టిగా మందలించారు. ఎమ్మెల్యేగా గెలిచాక తానుగానీ కుటుంబ సభ్యులుగాని ఇటువైపు అడుగుపెట్టిన దాఖలాలు లేవన్నారు. తనపేరు కూడా వాడుకుంటున్నారని ఫిర్యాదులు అందుతున్నాయని మండిపడ్డారు.సబ్‌రిజిస్ట్రార్, కార్యాలయ సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్ల సమక్షంలోనే ఫోన్‌చేసి లౌడ్‌స్పీకర్ ద్వారా బాధితుల వాణి వినిపించారు. తన పేరు చెప్పి ఎందుకు బదనాం చేస్తున్నారని నిలదీయడంతో వారంతా మిన్నకుండిపోయారు. ఇకపై ఇలాంటివి తెలిస్తే పోలీసు కేసుపెట్టి అరెస్టు చేయిస్తానని హెచ్చరించారు. బాధితులకు అండగా ఉంటామన్నారు. ఎమ్మెల్యే వచ్చారన్న సమాచారంతో జిల్లా రిజిస్ట్రార్ శివరామ్ ప్రసాద్ వెంటనే కార్యాలయానికి చేరుకున్నారు. అప్పటికే ఎమ్మెల్యే వెనుతిరిగారు.

మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న లోకనాథం

చంద్రగిరి, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): స్వర్ణ నారావారిపల్లిలో భాగంగా మంగళవారం రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక జన శిక్షణ సంస్థ నేతృత్వంలో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ముఖ్య అతిథులుగా సప్తగిర గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రేణుక, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి లోకనాథం హాజరయ్యారు. లోకనాథం మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం కల్పించి జీవనోపాధిని మెరుగుపరుస్తామన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ ఇస్తామన్నారు. అవసరమైన మేరకు ప్రయివేటు సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. బ్యాంకు మేనేజర్, రేణుక, మాట్లాడుతూ శిక్షణ పొందిన వారికి తమ బ్యాంకు ద్వారా రుణ సౌకర్యం కల్పిస్తామన్నారు. శిక్షణలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహకాలు కూడా అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీఎం .గంగయ్య, ఏపీఎం, మహిళలు, సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధురాలి మృతి కేసులో నిందితురాలి అరెస్ట్

తిరుపతి(నేరవిభాగం), ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): వృద్ధురాలి మృతి కేసులో నిందితురాలిని తిరుపతి ఈస్ట్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. సీఐ రామకృష్ణ కథనం మేరకు.. చెన్నైకి చెందిన మెరీనా ఐదేళ్ల క్రితం భర్త మునిరాజును విడిచిపెట్టి సొంతూరుకు చెందిన ఓ వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పరుచుకుంది. ఈ నేపథ్యంలో తన ఇద్దరు ఆడపిల్లలను తిరుపతి రాఘవేంద్రనగర్‌లో ఉంటున్న బ్యూలకు అప్పగించింది. వారి బాగోగులు బ్యూల చూసేది. అయితే గతేడాది సెప్టెంబరులో శ్రీరాములు, చెన్నైకు చెందిన సింధు, కమలమ్మలతో కలసి మెరీనా తిరిగి బ్యూల ఇంటికి వచ్చింది. బిడ్డలను తిరిగి అప్పగించే విషయంలో బ్యూలతో గొడవ పడింది. అడ్డుపడిన బ్యూల తల్లి పుంగావనం(65)ని శ్రీరాములు, సింధు, కమలమ్మలు కింద పడేసి తీవ్రంగా కొట్టారు. స్థానికులు వెంటనే ఆమెను రుయాకు తరలించారు. తర్వాత మెరుగైన వైద్యం కోసం చెన్నైకు తీసుకెళ్ళారు. అక్కడ చికిత్స పొందుతూ 10 రోజులు అనంతరం పుంగావనం మృతి చెందింది. బ్యూల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మంగళవారం మెరీనాను అరెస్టు చేశారు.

'ఆధార్' నమోదులో తప్పులు రాకుండా చూడండి

తిరుపతి(కలెక్టరేట్), ఫిబ్రవరి 18: ఆధార్ నమోదు, అప్డేషన్‌లో తప్పుల్లేకుండా చూడాలని కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశించారు. ఆధార్ నమోదుపై జిల్లా కమిటీతో మంగళవారం ఆయన కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. తప్పుడు సమాచారం అప్‌లోడ్ చేసే ఆపరేటర్లకు జరిమానా విధిస్తామన్నారు. ఐదేళ్లలోపు పిల్లలకువైద్య ఆరోగ్యశాఖ, ఐసీడీఎస్, జీఎస్ డబ్ల్యూ, పోస్టల్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆధార్ నమోదు కేంద్రాలన్నీ పనిచేయాలన్నారు. శిశువులకు ఆధార్ ఎన్‌రోల్‌మెంట్, బర్త్ రిజిస్ట్రేషన్ బేస్డ్ ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ విధానాన్ని అవలంబించి మెడికల్, హెల్త్ డిపార్ట్‌మెంట్ అధికారులు ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ జరిగేలా చూడాలన్నారు. ఇప్పటి వరకు 61,998 మంది ఐదేళ్లలోపు పిల్లలు ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ చేసుకోవాల్సి ఉందన్నారు. ఆధార్‌సెంటర్లను తనిఖీ చేసి నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపె చర్యలు తీసుకుంటామన్నారు. డీఆర్వో నరసింహులు, డీపీవో సుశీలాదేవి పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు

చంద్రగిరి, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం నేరమని డీఎస్పీ ప్రసాద్ అన్నారు. మంగళవారం చంద్రగిరి పరిసరాల్లో బహిరంగంగా మద్యం తాగుతున్న ప్రాంతాలను సీఐ సుబ్బరామిరెడ్డి, తహసీల్దార్ శివరామసుబ్బయ్యలతో కలిసి డిఎస్పీ పరిశలించారు. ఆయా ప్రాంతాలను శుభ్రం చేసి, మద్యం తాగరాదంటూ హెచ్చరిక బోర్డులు పెట్టారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

రైలు పట్టాలపై యువకుడి మృతదేహం



తిరుపతి(నేరవిభాగం), ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): తిరుపతి వెస్ట్ రైల్వే స్టేషన్ సమీపంలో రైలు పట్టాలపై గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని మంగళవారం గుర్తించారు. దీనికి సంబంధించి రైల్వే పోలీసుల కథనం మేరకు...తిరుపతి నుంచి తిరుపతి పశ్చిమ స్టేషన్‌కు వెళ్ళే దారిలోని రైలు పట్టాలపై మృతి చెంది ఉన్నాడు. రైల్వే సూపరింటెండెంట్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని రుయాకు తరలించారు. ఇతని ఆచూకీ తెలిసిన వారు 8328029723 నంబరులో సంప్రదించాలని పోలీసులు కోరారు.

నిషేధిత జాబితా నుంచి తొలగించండి..!

తిరుపతిరూరల్, ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): నిషేధిత జాబితా(22ఏ) నుంచి తమ భూములు, ఇళ్లస్థలాలను తొలగించి యాజమాన్య హక్కుల పునరుద్ధరణకు సత్వర చర్యలు చేపట్టాలని దామినేడు ప్లాట్స్ అండ్ హౌసెస్ సంక్షేమ సంఘ ప్రతినిధులు పేర్కొన్నారు. మంగళవారం వారు రూరల్ తహసీల్దార్ రామాంజులునాయక్‌ని కలసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..దామినేడులో అనుభవంలో ఉండి సాగుచేసుకునే భూములకు 1963లో 459ఎకరాలకు సంబంధించి 205 మందికి పర్మినెంట్ పట్టాలు ఇచ్చారన్నారు. వీటికి అడంగల్, ప్యారడంగల్, టెన్‌వన్ వంటి ఉన్నాయన్నారు. 1969లో మరో ఐదుగురికి 192ఎకరాలను క్లైమ్ చేశారని వివరించారు. ఈక్రమంలో 1963నాటి భూములకు 2008లో రిజిస్ట్రేషన్లు నిలుపుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. నోటీసులు జారీ చేయకుండా 2015లో అప్పటి కలెక్టర్ 262 ఎకరాలు నిషేధిత జాబితాలో చేర్చారన్నారు. సంబంధిత రికార్డులను స్వయంగా పరిశీలించి తమకు న్యాయం చేయాలని కోరారు. సంఘ అధ్యక్షుడు పి.తులసీప్రసాద్, కోశాధికారి సి.పెంచలరత్నయ్య, చిన్నప్పరెడ్డి, ప్రొఫెసర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎల్ఎస్ రాజు, ఎల్.నరసింహారెడ్డి, బి.చలమరెడ్డి, ఎ.మల్లికార్జుననాయుడు, పి.నాగేశ్వరరావు, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రమేష్ దంపతులకు సన్మానం



తిరుపతి, ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ జన్మదిన వేడుకలు మంగళవారం స్థానిక ఓ ప్రైవేట్ హోటల్లో ఘనంగా జరిగాయి. బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ తదితరులు సీఎం రమేష్ దంపతులను సన్మానించారు. కేక్ కట్‌చేయించి శుభాకాంక్షలు తెలిపారు.

దారి సమస్యకు పరిష్కారం చూపండి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాని

తిరుపతి(కలెక్టరేట్), ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): తిరుపతి-మదనపల్లి జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా పలు గ్రామాల దారి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేపులివర్తి నానితో కలిసి చిన్నగొట్టిగల్లు రైతులు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌కు వినతి పత్రం అందజేశారు. మంగళవారం కలెక్టరేట్‌లో నానితో పాటు పలువురు రైతులు కలిశారు. హైవే పనుల్లో పలు గ్రామాలకు దారి సమస్య ఏర్పడిందన్నారు. సమస్యను పరిష్కరించాలన్నారు. తక్షణమే దారి సమస్యను పరిష్కరించి ఇబ్బంది లేకుండాచూస్తామని కలెక్టర్ వారిని చెప్పారు.

శివరాత్రికి మూడంచెల భద్రత

ఎర్రావారిపాలెం , ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): తలకోన సిద్దేశ్వర స్వామి వార్షిక శివరాత్రి బ్రహోత్సవలలో మూడంచెల పోలీసు భద్రత వ్యవస్థను అమలు చేయాలని డీఎస్పీ ప్రసాదరావు సూచించారు. మంగళవారం భాకరాపేట సీఐ ఇమ్రాన్ భాషాతో కలిసి తలకోన శివరాత్రి బ్రహోత్సవాల ముందస్తు పోలీసులు తీసుకోవాలసిన చర్యలను పరిశీలించరు. భక్తుల తోపులాటకు అవకాశం లేకుండా క్యూలైన్ ఏర్పాటు చేయాలన్నారు. వీఐపీల దర్శనాలకు వచ్చినప్పుడు సాధారణ భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటు చేస్తున్న క్యూలైన్‌ను పరిశీలిచారు. ఎస్సై రాఘవేంద్ర, ఎస్బీ ఎఎస్సై దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు దళితులకు కేటాయించాలి

భాకరాపేట, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూములను నిరుపేద దళితులకు కేటాయించాలని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి రాంబాబు ఆధ్వర్యంలో చిన్నగొట్టిగల్లు తహసీల్దారు జనార్దన్ రాజును కలిసి విన్నవించారు. ఆయన మాట్లాడుతూ చిగరాలచెరువు గ్రామ దళితులకు పశువుల మేపుకోవడానికి కూడా స్థలాలు లేవని, రంగన్నగారిగడ్డ, చిన్నగొట్టిగల్లు గ్రామాలలో ప్రభుత్వ భూములు కేటాయించాలని కోరారు. ఇతరుల ఆక్రమణలో ఉన్న భూములను స్వాధీనం చేసుకుని దళితులకు కేటాయించాలని కోరారు. ఎంఆర్‌పీఎస్ నాయకులు గురుశంకర ప్రసాద్, కొండయ్య, చిన్నరాయుడు, నాగరాజు పాల్గొన్నారు.

24 నుంచి ఉగ్రప్రత్యంగిరా కాళీపీఠం వార్షికోత్సవాలు

చంద్రగిరి, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): తొండవాడ సమీపంలోని ఉగ్రప్రత్యంగిరా కాళీపీఠం వార్షికోత్సవాలు ఈనెల 24 నుంచి మార్చి 1 వరకు నిర్వహించనున్నారు. ఈక్రమంలో రోజూ ఉదయం 6 నుంచి 7.30 గంటల వరకు అభిషేకం, గణపతి పూజ, కొడిస్థంబ ఆవిష్కరణ, స్వస్తివాచనము, శంఖాలస్థాపన, అగ్ని ప్రతిష్ఠ, గణపతి నవగ్రహ హోమం, సహస్ర కళశస్థాపన, నైవేద్య నివేదన, సాయంత్రం సహస్రనామార్చన, ప్రదోషకాల పూజలు నిర్వహించనున్నారు.

శ్రీవారిసేవలో యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

తిరుమల, ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిని మంగళవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వారిలో.. రాజ్యసభ మాజీ సభ్యుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే రామకృష్ణ ఉన్నారు.

పీహెచ్‌సీలో పెట్రేగిన మద్యం బాబులు



పీహెచ్‌సీలో పగిలిన పగులగొట్టిన అద్దాలు

తిరుచానూరు,ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): కోట్ల రూపాయలు వెచ్చించి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం దామినేడులో ప్రాథమిక ఆరగ్యోకేంద్రం నిర్మించింది. కాంపౌండ్‌వాల్ లేకపోవడంతో మద్యంబాబులు, ఆకతాయిలు రాత్రివేళ అక్కడే మద్యం తాగి సోమవారం రాత్రి పీహెచ్‌సీ కిటికీలను ధ్వంసం చేశారు. ఆస్పత్రి వెనుక వైపు తలుపు గడియను విరగ్గొట్టారు. ఆ స్థలాన్ని పాడుచేశారు. ఉదయం విధులకు వచ్చిన వైద్యులు, సిబ్బంది చూసి తిరుచానూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలో కూడా కిటికీ అద్దాలను పగులగొట్టారు. రాత్రి వేళ పోలీసుగస్తీ వస్తుండటంతో మద్యం బాబులు అటువైపు వచ్చేవారు కాదు. ఇటీవల గస్తీ లేకపోవడంతో ఈ దురాగతానికి పాల్పడ్డారని వైద్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

విశిష్ట గుర్తింపు కార్డు పొందేలా చర్యలు



పరిశీలిస్తున్న డీఏవో ప్రసాదరావు

రామచంద్రాపురం, ఫిబ్ర వరి 18(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రతిరైతు విశిష్ట గుర్తింపుకార్డు పొందేలా వ్యవసాయాధి కారులు చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ప్రసాద రావు సూచించారు. మంగళ వారం సొరకాయలపాళెంలోని రైతు సేవా కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ పీఎం కిసాన్ యోజనా పథకం లబ్ధిదారులందరికీ విశిష్ట గుర్తింపు కార్డు నమోదు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వ్యవసాయశాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో ప్రముఖులు



ఆలయం వద్ద సంయమీంద్ర తీర్థ స్వామి

తిరుచానూరు, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): పద్మావతి అమ్మవారిని మంగళవారం పలువురు వేర్వేరు సమయాల్లో దర్శించుకున్నారు. ఎకాశీ మఠం పీఠాధిపతి సంయమీంద్ర తీర్థ స్వామీజీ శిష్య బృందంతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద డిప్యూటీ ఈవో గోవిందరాజన్, ఏఈవో దేవరాజులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, టీటీడీ పాలకమండలి సభ్యురాలు, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. వీరితో పాటు బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, కోలా ఆనంద్ దర్శించుకున్నారు.

ప్రాజెక్టుల భూసేకరణ వేగవంతం చేయండి

తిరుపతి(కలెక్టరేట), ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టు పనులు సంబంధించిన భూసేకరణ, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి వర్చువల్ విధానంలో సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టు పనుల్లో పురోగతి ఉండాలని, భూసేకరణ సమస్యలు ఉంటే పరిష్కరించాలన్నారు. నిర్దేశించిన సమయానికి పనులు పూర్తి కావాలన్నారు.

నేడు, రేపు కొన్ని విమాన సర్వీసుల రద్దు

రేణిగుంట, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): తిరుపతి విమానాశ్రయంలో అంతర్జాతీయ విమానాలు దిగేందుకు అనుకూలంగా ఇప్పుడున్న రన్‌వేను విస్తరిస్తున్నారు. అలాగే కొత్త రాడర్, రన్‌వేకు ఇరువైపులా లైటింగ్ పనులు చేపడుతున్నారు. దీంతో బుధ, గురువారాల్లో (రెండు రోజులపాటు) మధ్యాహ్నం 2.30 గంటలకు హైదరాబాదు- తిరుపతి, వైజాగ్ - తిరుపతి సర్వీసులను రద్దు చేస్తున్నట్టు ఎయిర్‌పోర్టు డైరెక్టర్ శ్రీనివాస్ మానే మంగళవారం తెలిపారు.

తిరుపతి

రవాణాశాఖ అధికారికి అభినందనలు



తిరుపతి(రవాణా), ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించిన జిల్లా రవాణాశాఖ అధికారి మురళీ మోహన్‌ను రాష్ట్ర ఉపాధ్యాయ పరిషత్ గౌరవ అధ్యక్షుడు టి.గోపాల్ ఆధ్వర్యంలో ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మంగళవారం డీటీవో కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో వే ఫౌండేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డాక్టర్ పైడి అంకయ్య, తిరుపతి పౌర సమాజం వ్యవస్థాపకులు, చాంబర్ ఆఫ్ కామర్స్ తిరుపతి మాజీ అధ్యక్షుడు అమలాపురం మంజునాథ్, రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం గౌరవాధ్యక్షుడు పెద్దపాలెం పాపయ్యనాయుడు తదితరులు ఉన్నారు.

కామన్ పీజీ సెట్ రద్దు చేయాలి

తిరుపతి(కలెక్టరేట్), ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): ఏపీ ఉన్నత విద్యామండలి నిర్వహిస్తున్న ఉమ్మడి పీజీసెట్‌ను రద్దు చేయాలని కలెక్టర్ వెంకటేశ్వర్‌ను విద్యార్థి సంఘాల నాయకులు చలపతి, అక్బర్,రవి తదితరులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు పీజీసెట్ల నిర్వహణ గురించి ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోకపోవడం సరికాదన్నారు. ఎన్నికల సమయంలో లోకేష్ ఉమ్మడి పీజీ అడ్మిషన్లు రద్దు చేసి ఏ యూనివర్శిటీకి ఆ యూనివర్శిటీ ప్రవేశాలు పెట్టే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. విద్యార్థులకు ఇచ్చినహామీని నారా లోకేష్ నిలబెట్టుకోవాలన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



బాధితులకుచెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే నాని

తిరుపతి (కలెక్టరేట్), ఫిబ్రవరి 18 (ఆంధ్ర జ్యోతి): చంద్రగిరి నియోజకవర్గంలోని పలువురికి సీఎం సహాయనిధి నుంచి రూ.35.48 లక్షలు మంజూరయ్యాయి. పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పలు వురికి మంగళవారం రఘునాథ రిసార్ట్సులోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే పులివర్తి నాని ఈ చెక్కులపే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధితులు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్, ఎమ్మెల్యే నానికి రుణపడి ఉంటామని సంతోషం వ్యక్తం చేశారు.

కొనసాగుతున్న

వెటర్నరీ విద్యార్థుల నిరసన

తిరుపతిరూరల్, ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): ఎస్వీవెటర్నరీ విద్యార్థులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారమూ కొనసాగింది. వర్సిటీ పరిపాలనాభవనం వద్దకు చేరుకుని మెట్లపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పరిపాలనాభవన సిబ్బంది, వర్సిటీ అధికారులు లోపలకు ప్రవేశించకుండా అడ్డుకునేందుకు కొంతసేపు ప్రయత్నించారు. పోలీసులు చేరుకుని సిబ్బందిని పరిపాలనాభవనం లోపలకి పంపే ఏర్పాట్లు చేశారు. ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ డాక్టర్ జేవీరమణ మాట్లాడుతూ..విద్యార్థులు సమ్మెని విరమించి తరగతులకు హాజరుకావాలని సూచించారు.

నంది పురస్కార గ్రహీతకు అభినందన

తిరుపతి(విద్య) ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి) తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవాసంస్థ నేతృత్వంలో బంగారునంది పురస్కారాన్ని అందుకున్న టీచర్ జేసీ ఎం.బాబుకు మంగళవారం స్థానిక కొర్లగుంటలోని రవీంద్రభారతిస్కూల్‌లో అభినందనసభను నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ బి.రవీంద్రనాథరెడ్డితో టీచర్లు కలసి ఆయను సత్కరించారు. హెచ్ఎం భరణిలతారెడ్డి, టీచర్లు పాల్గొన్నారు.

వృద్ధురాలికి నగదు, నగల అప్పగింత



నగదు, నగలు అందజేస్తున్న సీఎస్ఆర్ఎంవో సుబ్బలక్ష్మమ్మ

తిరుపతి(వైద్యం), ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): రుయాస్పత్రిలో చికిత్స పొందుతూ కోలుకున్న వృద్ధురాలు శకుంతలకు బంగారు నగలు, నగదును సూపరింటెండెంట్ రవిప్రభు, సీఎస్ఆర్ఎంవో సుబ్బలక్ష్మమ్మలు మంగళవారం అందజేశారు. అపస్మారక స్థితిలో శకుంతలను తిరుమల నుంచి 108 సిబ్బంది నాలుగు రోజుల కిందటరుయాస్పత్రిలో తీసుకువచ్చారు. ఆ సమయంలో ఆమె ఒంటిపై ఉన్న బంగారు చైను, ఉంగరాలు, గాజులతోపాటు నగదును వార్డులోని కొందరు సిబ్బంది తీసి భద్రపరిచారు. వారిలో కొందరు నగదు, నగలుపై కన్నేసి మతిస్థిమితం సక్రమంగా లేని వృద్ధురాలిని ఆస్పత్రిలో నుంచి పంపేసి వాటిని కాజేసేందుకు ప్రయత్రించారనే ఆరోపణలు వచ్చాయి. సోమవారం ఈ విషయంపై ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు విచారణ చేపట్టి సిబ్బంది వద్ద ఉన్న నగలు, నగదును స్వాధీనం చేసుకున్నారు. పూర్తిగా కోలుకున్న వృద్ధురాలు శకుంతలకు నగలు, రూ. 10,110 నగదును అందజేశారు.

రుయాలో అనధికార దుకాణం

- పట్టించుకోని అధికారులు



రుయాస్పత్రిలో జ్యూస్ దుకాణం

తిరుపతి(వైద్యం), ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): రుయాస్పత్రిలో ఇటీవల రుయా అధికారులు టెండర్లో అధిక ధర చెల్లించిన దుకాణాలు కేటాయించారు. కూల్‌డ్రింక్స్, వాటర్ బాటిల్స్ వంటి సాధారణ విక్రయాలు చేసేలా వీటిని కేటాయించారు. అయితే ఆస్పత్రి ఆవరణలో పోలీస్ అవుట్ పోస్టు దగ్గర కూల్‌డ్రింక్స్ బంకును గతంలో వ్యాపారం నిర్వహిస్తున్న ఓ వైసీపీ నేత తిరిగి టెండర్లో దక్కించుకున్నాడు. మొదట ఈ బంకును నెలకు రూ. 60 వేల అద్దెతో దక్కించుకుని చివరకు అధికారుల సహకారంతో రూ.40 వేలు చెల్లించేలా అవగాహనకు వచ్చినట్లు తెలిసింది. అదే అధికారుల సాయంతో ఈ బంకు ముందు ఖాళీ స్థలంలో అనుమతులు లేకుండా అనధికారికంగా కొబ్బరి కాయలు, పండ్ల జ్యూస్ దుకాణాన్ని ఏర్పాటు చేసి మరొకరికి రూ. 30 వేల అద్దెకు కేటాయించాడు. ఆ అద్దెను జేబులో వేసుకుంటున్నాడు. నిబంధనల మేరకు అధికారులు కేటాయించిన దుకాణాల్లో ఎక్కడా జ్యూస్ విక్రయ దుకాణం లేదు. ఇలా విక్రయించడం వల్ల తమ వ్యాపారాలు దెబ్బతింటున్నాయని మిగిలిన దుకాణ దారులు లబోదిబోమంటున్నారు. ఇలాగైతే నెలకు రూ.వేలల్లో అద్దె ఎలా చెల్లించాలని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

లోకేష్ పర్యటనకు పటిష్ఠ బందోబస్తు



అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ హర్షవర్ధన రాజు

తిరుపతి(నేరవిభాగం), ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): మంత్రి నారా లోకేష్ పర్యటన నేపథ్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. బుధవారం ఆయన పద్మావతి మహిళా వర్శిటీకి వస్తున్నారు. ఇక్కడ స్పోర్ట్స్ కాంప్లెక్సును ప్రారంభిస్తారు. అనంతరం ఇందిరా ప్రియదర్శినీ ఆడిటోరియంలో విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొంటారు. ఎస్పీ హర్షవర్ధన రాజు మంగళవారం అదనపు ఎస్పీ రవిమనోహరాచ్చారి, సీఐ రామయ్య, సిబ్బందితో కలసి వర్శిటీ పరిధిలోని అన్ని ప్రాంగణాలు, వీసీ చాంబర్, రిజిస్ట్రార్ చాంబర్, విద్యార్థుల తరగతి గదులను తనిఖీ చేశారు. ఎస్పీ ఆధ్వర్యంలో ఇద్దరు అదనపు ఎస్పీలు, 5 మంది డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, 200 మంది సిబ్బంది బందోబస్తు విధుల్లో పాల్గొంటారు.

ఎస్వీయూ వీసీ పోస్టు బీసీలకు ఇవ్వాలి



మాట్లాడుతున్న బీసీ నాయకులు

తిరుపతి(ఎంఆర్‌పల్లె), ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ఎస్వీ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ పోస్టు బీసీలకు ఇవ్వాలని బీసీ సంఘర్షణ సమితి నాయకులు కోరారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్వీయూనివర్సిటీలో ఉపకులపతి పోస్టు టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీలకు ఇవ్వలేదన్నారు. ఆంధ్రా యూనివర్సిటీలో ఐఐటీ అచార్యుడిని వీసీగా నియమించడం సరికాదన్నారు. ఇది తెలుగు జాతి ఆచార్యులను అవమానించడమేనన్నారు. 2014-19లో ఉమ్మడి రాష్ట్రాలకు చెందిన జేఎన్‌టీయూ ఆచార్యులను నియమించినా ఈవెంట్ ఆర్గనైజర్లుగా పనిచేసి వెళ్లిపోయారని ఎద్దేవా చేశారు. జేఎన్‌టీయూ, ఐఐటీ ఆచార్యులు అండర్ గ్రాడ్యుయేట్ టీచర్లు పాలనాదక్షులు కారన్నారు. సమావేశంలో బీసీ సంఘర్షణ సమితి అధ్యక్షుడుఅక్కినపల్లి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి సాకం ప్రభాకర్, లక్ష్మయ్యయాదవ్, బీవీ కేశవులు పాల్గొన్నారు.

27 ఎర్రచందనం దుంగల స్వాధీనం

తిరుపతి, మంగళం, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): కడప జిల్లా ఉద్దిమడుగు అటవీ ప్రాంతంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఒకరిని అరెస్ట్ చేసి ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్ఐ (ఆపరేషన్స్) చిరంజీవికి చెందిన ఆర్ఎస్ఐ మురళీధర్ టీమ్, కడప జిల్లా ఉద్దిమడుగు అటవీ శాఖ అధికారులతో కూంబింగ్ చేపట్టారు. మంగళవారం ఉద్దిమడుగు వైపు ఎర్రచందనం ఎంట్రీ, ఎగ్జిట్, డంపింగ్, లోడింగ్ పాయింట్లను తనిఖీ చేస్తుండగా. భాకరాపేట ఫారెస్ట్ సెక్షన్ పరిధిలో జామాయిల్ ప్లాంటేషన్ వద్ద కొందరు తారసపడ్డారు. ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతూ టాస్క్‌ఫోర్స్ పోలీసుల కంటపడ్డారు. టాస్క్‌ఫోర్స్ టీమ్ చుట్టుముట్టేందుకు ప్రయత్నించగా పారిపోయారు. వెంబడించి ఒకరిని అరెస్టు చేశారు. 27 ఎర్రచందనం దుంగలను, మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుడ్ని, ఎర్రచందనాన్ని తిరుపతి టాస్క్‌ఫోర్స్ కార్యాలయానికి తరలించారు. ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ నేడు ఆందోళన

తిరుపతి(ఆటోనగర్) ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకించాలని వామ పక్షపార్టీల నాయకులు రామానాయుడు, పి.మురళి, వి.నాగరాజు, వేణులు పిలుపు నిచ్చారు. స్థానిక బైరాగిపట్టెడలోని బాబు జగ్జీవన్ రామ్ పార్కులో మంగళవారం ఉదయం వాకర్స్‌కు బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయం గురించి వారు వివరించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరిగేలా బడ్జెట్‌ను విడుదల చేయడాన్ని వ్యతిరేకించాలని వారు వాకర్స్‌ను కోరారు. తిరుపతిలో బుధవారం వామపక్షాల అధ్వర్యంలో నిరసన ఆందోళనలు నిర్వహిస్తున్నామన్నారు. ఆర్టీసీ బస్టాండు ఎదుట అంబేడ్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు సి.పెంచలయ్య,సుబ్రమణ్యం, రాధాక్రిష్ణ, విశ్వనాథ్,బుజ్జి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు విడుదల చేస్తున్న వామపక్ష నాయకులు

ఇళ్ల పట్టాలు

మంజూరు చేయండి

తిరుపతిరూరల్, ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): దామినేడు ఇందిరమ్మ కాలనీలో 16సంవత్సరాలుగా ఉంటున్న తమకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని పలువురు ట్రాన్స్ జెండర్లు కోరారు. మంగళవారం వారు తహసీల్దార్ రామాంజులునాయక్‌ని కలసి వినతిపత్రం సమిర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. 2009నుంచి ఇందిరమ్మకాలనీలో 60మంది నివాసం ఉంటున్నామన్నారు. బాడుగకు కూడా ఇళ్లు ఇవ్వని పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికే తమ కమ్యూనిటీకి ఇతన జిల్లాలో ఇంటిపట్టాలు మంజూరు చేశారన్నారు. తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు 3సెంట్ల ఇంటిస్థలం మంజూరుకు చర్యలు చేపడుతోందని, అందరూ ఆధార్‌కార్డులను తీసుకువస్తే ప్రభుత్వ నిర్ణయం మేరకు అర్హులకు పట్టాలు మంజూరు చేసేలా చర్యలు చేపడుతామన్నారు.

వీఏఎస్ జిల్లా సంఘ

కార్యవర్గం ఎన్నిక

తిరుపతిరూరల్, ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో మంగళవారం వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీసెస్ అసోసియేషన్(వీఏఎస్) జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులుగా డాక్టర్ సీహెచ్ఎస్ క్రిష్ణారావు, డాక్టర్ జయకిశోర్, ఉపాధ్యక్షులుగా డాక్టర్ సీహెచ్ సుబ్బారావు, డాక్టర్ ఎస్.కిశోర్, డాక్టర్ బి.ఉష, డాక్టర్ ఎస్.దయాకర్, కోశాధికారిగా డాక్టర్ జి.వర్మ, సంయుక్తకార్యదర్శిలుగా డాక్టర్ చైతన్య స్రవంతి, డాక్టర్ మణికంఠ, డాక్టర్ ఊహలను ఎన్నుకున్నారు.

తిరుపతిని 'ఎర్రర్ ఫ్రీ సిటీ'గా మారుద్దాం

● 'నక్ష' సర్వే సర్వే బ్రోచర్ల విడుదలలో కలెక్టర్ పిలుపు

తిరుపతి, ఫిబ్రవరి18(ఆంధ్రజ్యోతి): భూవివాదాలకు తెర దించేలా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 'నక్ష' (నేషనల్ జియో స్పేషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హాబిటేషన్స్) సర్వే ద్వారా తిరుపతిని ఎర్రర్ ఫ్రీ సిటీగా మారుద్దామని కలెక్టర్ వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. నక్ష సర్వే కింద తిరుపతి ఎంపికైన నేపథ్యంలో మంగళవారం కచ్చపి ఆడిటోరియంలో నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. నక్ష సర్వే ద్వారా భూ రికార్డులను లోపరహితంగా తయారు చేయాలన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా భూ సమస్యలు తిరుపతి జిల్లాలో ఉన్నాయన్నారు. తాజా సర్వే విషయం యజమానికి తెలియజేసి పారదర్శకంగా చేపట్టాలన్నారు. పక్కాగా ఉండే రికార్డులు తయారు కావాలని ఎంపీ గురుమూర్తి,ఎమ్మెల్సీ సుబ్రమణ్యం ఆకాంక్షించారు. డిజిటల్ అసిస్టెంట్స్ ఎమినిటీస్ సెక్రటరీ సంబంధిత అధికారులు సర్వేను జాగ్రత్తగా చేపట్టాలని కమిషనర్ మౌర్య సూచించారు. కొత్త సర్వే ద్వారా వివాదాలకు చెక్ పెట్టాలని డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్ అనిత, ఏడీసీ చరణ్‌తేజ్, సర్వే ఆఫ్ ఇండియా సూపరింటెండెంట్ దేబబ్రత పాలిత్, జిల్లా భూ రికార్డుల అధికారి అరుణ్ కుమార్, డీసీపీ మహాపాత్ర, తహసీల్దారు భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.



సర్వదర్శనానికి 11 గంటలు

తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 11 గంటల సమయం పడుతోంది. మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో 18 కంపార్టుమెంట్లలో సర్వదర్శన భక్తులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 5 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచిఉన్నారు.

ఆదివారం నాటి హుండీ ఆదాయం: రూ.3.29 కోట్లు

సోమవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 60,784

తలనీలాలు సమర్పించినవారు: 25,521



ఐటీసీఎక్స్‌లో స్టాళ్ల సందడి

తిరుపతి అర్బన్/ఎంఆర్‌పల్లె, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): తిరుపతిలోని ఆశ కన్వెన్షన్ హాల్‌లో రెండు రోజులుగా జరుగుతున్న ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్‌పో-2025(ఐటీసీఎక్స్)లో ఏర్పాటు చేసిన స్టాళ్ల వద్ద మంగళవారం సందడి నెలకొంది. ఆలయాలకు, పెద్ద సంస్థలకు, జనాలకు ఉపయోగపడే ఎన్నో పరికరాలను స్టాళ్లలో ప్రదర్శనకు ఉంచారు. వాటిలో కొన్నింటిని పరిశీలిస్తే..





దుర్లభ్ దర్శన్

ఈ పరికరాన్ని కళ్లకు అమర్చుకుంటే మహంకాళి, ఓంకార్వేర్, భీమ్ శంకర్, కాశీవిశ్వనాథ్, జ్యోతిర్లింగం, అయోధ్య రామమందిరం వంటి ఉత్తరాదిన ఉండే ప్రముఖ ఆలయాలను ప్రత్యక్షంగా సందర్శించిన అనుభూతి కలుగుతుంది. దీనిని భోపాల్‌కు చెందిన టేక్‌ఎక్స్ ఆర్ మెలన్ సంస్థ తయారు చేసింది. దీని ధర రూ. 3వేలు.

కళాత్మక బల్బులు

ఢిల్లీకి చెందిన ఓరియన్ ఎలక్ట్రిక్ సంస్థ సరికొత్త డిజైన్లతో, ఆయా సంస్కృతులకు అనుగుణంగా బల్బులను తయారు చేస్తోంది. శ్రీనగర్‌లోని గంగోత్రి వంతెన, గుజరాత్‌లోని సుదర్శన్‌సేతు, హిమాచల్‌ప్రదేశ్‌లోని బాక్రానంగల్ ప్రాజెక్టుకు, అయోధ్య రామమందిరం, పరిసరాలలో 700వీధిలైట్లు అమర్చారు. ఇతర ప్రముఖ ఆలయాల సంస్కృతి, సంప్రదాయం ఆధారంగా వీధిలైట్లు అమరిక, ఆటోమెటిక్‌గా వివిధ రంగులు ప్రదర్శించే ఆర్జీబీ లైట్ల 1,500 రకాలున్నాయి. వీటి ప్రారంభ ధర రూ.5వేల నుంచి రూ. 8లక్షల వరకున్నాయి.



'మహా' సంస్కృతి వాయిద్యాలు

మహారాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక విభాగం ఏర్పాటుచేసిన 'మహా' సంస్కృతి వాయిద్యాల ప్రదర్శన అలరిస్తోంది. ఉత్తరాదిలోని షిరిడి, మహాలక్ష్మి, త్రయంబకేశ్వర్, విటల్‌రుక్మిణి, సిద్ధివినాయక, బీమ్‌శంకర్, రామతక్ వంటి ప్రముఖ ఆలయాల్లో జరిగే ఉత్సవాలలో 60రకాల సంప్రదాయ, జానపద వాయిద్యాలతో ప్రదర్శనలు ఇస్తుంటారు.








ఆకట్టుకునే ట్రైబల్ ఆర్ట్స్

ఆ స్టాల్‌లో అడుగు పెట్టగానే, అనేక దేవాలయాలకు సంబంధించిన కళలు, దేవుళ్ల ప్రతిమలు, ప్రాచీన విగ్రహాలు, సంప్రదాయ బొమ్మలు ఆకట్టుకుంటాయి. రాజస్థాన్ రాష్ట్రం ఉదయ్‌పూర్‌కు చెందిన ట్రైబల్ ఆర్ట్స్ ఇవి. ఉత్తరాది చేనేత వస్త్రాలనూ ప్రదర్శనలో ఉంచారు.





గాల్లో ఎగిరే మానవరహిత యంత్రం

ముంబైకి చెందిన ఏరోస్పేస్ టెక్నాలజీ సంస్థలో తయారైన గాల్లో ఎగిరే మానవరహిత యంత్రాలతో అనేక ఉపయోగాలున్నాయి. అత్యవసర పరిస్థితులు, వరద ప్రాంతాల్లో ప్రజలకు ఆహారం, నీరు, మందులు అందించవచ్చు. భద్రతా చర్యలకూ ఉపయోగపడుతుంది. ఎత్తయిన ప్రాంతాలు, గాలిగోపురాల శుభ్రతకు వినియోగించుకోవచ్చు. వీటి ప్రారంభ ధర రూ.పాతికవేలు నుంచి రూ.3కోట్ల వరకు ఉంది.

గోపురాలకు బంగారుపూత

చెన్నైకి చెందిన మంత్రగోల్డ్‌కోటింగ్ సంస్థ గోల్డ్ ఎలక్ట్రోప్లేటింగ్ టెక్నాలజీ ద్వారా ఆలయాల గోపురాలకు, ధ్వజస్తంభాలకు, విమానాప్రాకారాలకు బంగారుపూత వేస్తోంది. దాదాపు పాతికేళ్ల వరకు పసిడివర్ణం తన స్వభావాన్ని కోల్పోదని నిర్వాహకులు చెప్పారు. ఇప్పటి వరకు విజయవాడ కనక మహాలక్ష్మి, యాదిగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయాలకు తమ సేవలను అందించారు. ఇళ్లలో పూజించే చిన్న చిన్న విగ్రహాలనూ తయారుచేస్తారు.



స్మార్ట్ లాకర్

ఆలయాల్లో భక్తుల లగేజీలను భద్రపరుచుకోవడానికి స్మార్టు లాకర్ చక్కగా ఉపయోగపడుతోంది. భక్తులు, ప్రయాణికులు, ఉద్యోగులు స్వయంగా పిన్ నెంబరు, మొబైల్‌యాప్, క్యూఆర్‌కోడ్, బయోమెట్రిక్, ఫేస్‌రికగ్నేషన్ ఆర్ఎఫ్ఐడీ కార్డులను ఈ లాకర్‌లో సద్వినియోగం చేసుకోవచ్చు. నిరంతరాయంగా విద్యుత్ సరపరా, ఇంటర్నెట్ సదుపాయం కలిగి ఉండాలి. ఇప్పటి వరకు జమ్మూలోని వైష్ణోదేవి ఆలయంలో 220, చెన్నైలోని రైల్వేస్టేషన్‌లో 88 లాకర్లు అమర్చారు. వీటిని పుణేలోని పూణెకు చెందిన ఫాన్జల్ స్మార్ట్ సంస్థ ప్రదర్శించింది.



ఏటీఎం ద్వారా గోల్డ్ కాయిన్స్

ఏటీఎం ద్వారా బంగారు, వెండి నాణేలు కొనుగోలు చేయవచ్చు. ఏ రోజు బంగారు, వెండి ధర ఉంటుందో అక్కడ ప్రదర్శించబడుతుంది. 5గ్రాముల నుంచి 10 గ్రాముల కాయిన్స్‌ను మనం కొనుగోలు చేయవచ్చు.





ప్రత్యేక ఆకర్షణగా ఉడిపి వాయిద్యం



కర్ణాటక రాష్ట్రం ఉడిపికి చెందిన వాయిద్యకారులలు గంట పాటు స్టాళ్ల వద్ద చేసిన ప్రదర్శన డెలిగేట్లను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ ప్రాంతం కరతాళ ధ్వనులతో మార్మోగింది. ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

మైమరిపించే డిజిటల్ బోర్డులు

బెంగళూరుకు చెందిన అరమ్ వరల్డ్ ద్వారా ఆలయాలకు చక్కగా ఉపయోగపడే డిజిటల్ సొల్యూషన్ బోర్డు, ఎల్ ఈడీ వీడియోవాల్, ఇన్ఫర్మేషన్ కియాస్క్, క్యూఆర్‌కోడ్ బోర్డు, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, క్యూలైను మ్యానేజ్‌మెంట్ సిస్టమ్, త్రీడీ అక్షరాలతో సూచిక, బ్యానర్ బోర్డులు తయారవుతున్నాయి. వీటి ధరలు రూ.4వేల నుంచి రూ.40లక్షల వరకు ఉంది. ఇప్పటి వరకు శ్రీశైలం ఆలయం, బనశంకరి ఆలయాల్లో నేమ్ బోర్డు తయారు చేయించారు.



భక్తిభావం పెంచేలా..



ఆరోమి సంస్థ ఆన్‌లైన వేదికగా దేవుడి ప్రతిమలను కీచైన్స్, టీషర్ట్స్ మీద ముద్రించి అమ్మకాలు చేపడుతోంది. ప్రజల్లో భక్తిభావాలు పెంపొందించాలన్నది ఈ సంస్థ ముఖ్య ఉద్దేశ్యం.

ఐటీసీఎక్స్‌లో శ్రీవారి కల్యాణోత్సవం

తిరుపతి అర్బన్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): లోకకల్యాణార్థం, విశ్వశాంతి కోసం తిరుపతిలోని ఐటీసీఎక్స్-2025లో భాగంగా శ్రీమన్నారాయణయాగ క్రతువు నిర్వహిస్తున్నారు. బెంగళూరు నుంచి తీసుకొచ్చిన శ్రీవారి మూలవర్లు, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడు, సీతాలక్ష్మణ సహిత శ్రీరామచంద్రుడు, శ్రీమన్నారాయణుడు, నీలాదేవి విగ్రహాలను ప్రత్యేక వేదికపై కొలువుదీర్చారు. ఉదయం 6గంటలకు సుప్రభాతసేవ నుంచి రాత్రి 9గంటలకు ఏకాంతసేవ వరకు అన్ని కైంకర్యాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మంగళవారం కల్యాణోత్సవం నిర్వహించారు. బుధవారం పుష్పయాగం జరగనుంది. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక నుంచి 25మంది ఆగమ వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక క్రతువు కొనసాగుతోంది. మొత్తం ఏడు హోమగుండాలు ఏర్పాటు చేసి నిరంతరాయంగా శ్రీమన్నారాయణ హోమం జరుగుతోంది. బుధవారం పూర్ణాహుతితో హోమం పరిసమాప్తం కానుంది. యజ్ఞాచార్యులుగా గుదిమెల్ల నరసింహాచార్యులు, బ్రహ్మగా పవనకుమారాచార్యులు వ్యవహరిస్తున్నారు.



కల్యాణోత్సవం నిర్వహిస్తున్న ఆగమపండితులు



సదస్సులో ప్రసంగిస్తున్న టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి

వేదికపై టీటీడీ ధర్మకర్తల మండలి మాజీ సభ్యుడు, పారిశ్రామికవేత్త ఏజే శేఖర్‌రెడ్డికి జ్ఞాపిక అందజేస్తున్న ఆర్ఎస్ఎస్ జాయింట్ సెక్రటరీ సునీల్‌దేశ్ పాండే, చిత్రంలో ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ఆర్ఎస్ఎస్ ఇన్‌చార్జి భరత్, గిరేష్‌కులకర్ణి



కల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలు వేడుకగా ప్రారంభం

వైభవంగా ధ్వజారోహణం



స్వామి అమ్మవార్ల సమక్షంలో ధ్వజారోహణం నిర్వహిస్తున్న అర్చకులు

చంద్రగిరి, ఆంధ్రజ్యోతి ఫిబ్రవరి 29: శ్రీనివాసమంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం ఉదయం ధ్వజారోహణంతో ప్రారంభమయ్యాయి. శ్రీదేవి, భూదేవి సమేత స్వామి వారు తిరుచ్చిపై ధ్వజపటంతో పాటు తిరుమాడవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఉత్సవర్ల సమక్షంలో వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలు, గోవింద నామస్మరణల నడుమ ధ్వజారోహణం జరిగింది. వైఖానన శాస్త్రోక్తంగా గరుత్మంతుణ్ణి కొత్త వస్త్రంపై లిఖించి కంకణ భట్టర్ నారాయణాచార్యులు ఆధ్వర్యంలో ధ్వజస్తంభంపై ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం దంపతులు, ఆలయ ప్రత్యేకాధికారి, సీపీఆర్వో డాక్టర్ రవి, డిప్యూటీ ఈవో వరలక్ష్మి, వైఖానస ఆగమ సలహాదారులు మోహనరంగాచార్యులు, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్లు రాజ్‌కుమార్, రమేష్‌కుమార్, అర్చకులు బాలాజీ రంగాచార్యులు, పార్థసారధి, శేషాద్రిచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మునికుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్ పాల్గొన్నారు.

మంగాపురంలో శ్రీవారి లడ్డూ ప్రసాదాలు: జేఈవో

కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భక్తులు ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు చేసినట్లు జేఈవో వీరబ్రహ్మం తెలిపారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో శ్రీనివాస మంగాపురంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాలను అందుబాటులో ఉంచామన్నారు. టీటీడీ ప్రజా సంబంధాల విభాగం ఆధ్వర్యంలో వాహన మండపం పక్కన ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను జేఈవో ప్రారంభించారు.

పెద్దశేషుడిపై వైకుంఠనాధుడు

రాత్రి పెద్దశేష వాహనంపై వైకుంఠనాధుడు భక్తులకు దర్శనమిచ్చారు. వృషభ, అశ్వ, గజరాజులు ముందు నడుస్తుండగా మేళతాళాలు, మంగళవాయిద్యాలు, కోలాటాలు, చెక్క భజనలు, గోవింద నామస్మరణలు నడుమ శ్రీదేవి, భూదేవి సమేతంగా కృష్ణావతారంలో తిరుమాడ వీధుల్లో స్వామి ఊరేగారు. అంతకు ముందు ఊంజల్ సేవను కన్నుల పండువగా నిర్వహించారు.



బ్రహ్మోత్సవాల్లో ముఖ్య సేవలు

22న గరుడసేవ, 23న స్వర్ణరథోత్సవం, 25న రథోత్సవం, 26న చక్రస్నానం. వాహనసేవలు: ప్రతిరోజూ ఉదయం 8 నుంచి 9 గంటల వరకు, తిరిగి రాత్రి 7 నుంచి 8 గంటల వరకు.

చిన్నారికి అనూహ్య ప్రమాదం

ఆటలాడుతుండగా గౌనుకు నిప్పంటుకుని పరిస్థితి విషమం - సాయం కోసం తండ్రి వేడుకోలు

వి.కోట, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి) : ఆట్లాడుకుంటుండగా ప్రమాదానికి లోనై మృత్యువుతో పోరాడుతున్న తన కుమార్తెకు సాయం చేయమని ఓ తండ్రి అర్థిస్తున్నాడు. వి.కోట మండలం గాండ్లపల్లెకు చెందిన డ్రైవర్ దుర్గాప్రసాద్ కుమార్తె లక్ష్య(6) ఆదివారం సాయంత్రం పిల్లలతో ఆటలాడుతూ స్నేహితురాలి ఇంటివద్దకు పరుగు తీసింది. అక్కడ గడప వద్ద వెలిగించిన దీపం గౌనుకు తగలడంతో మంటలు అలముకున్నాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు నీళ్ళుపోసి మంటలను అదుపు చేశారు.అప్పటికే 60శాతం శరీరం కాలిపోవడంతో హుటాహుటిన కుప్పం పీఈఎస్ ఆస్పత్రికి తరలించారు.పరిస్థితి విషమించడంతో వేలూరు సీఎంసీ ఆసత్రికి తరలించారు. అక్కడ అత్యవసర విభాగంలో చిన్నారికి రెండు రోజుల పాటు చికిత్స అందించారు.పరిస్థితి కుదుట పడకపోవడంతో మంగళవారం రాత్రి చెన్నైలోని కేఎంసీ ఆస్పత్రికి తరలించారు. చికిత్సకు రోజూ రూ.లక్షల్లో ఖర్చవుతోందని, భరించే స్తోమత తమకు లేదని బాలిక తల్లిదండ్రులు లత, దుర్గాప్రసాద్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దాతలు సాయమందించాలని అభ్యర్థిస్తున్నారు.ఫోన్‌పే నెంబరు 8618134582కు తోచినంత సాయం అందించాలని కోరుతున్నారు.కాగా వి.కోట లయన్స్ క్లబ్ తరపున చిన్నారికి రూ. 52 వేలు ఆర్థిక సాయాన్ని అందించినట్లు క్లబ్ ప్రెసిడెంట్ పీఆర్ ధీరజ్, ప్రధాన కార్యదర్శి కోలా మురుగేష్ తెలిపారు.



లక్ష్య

పుత్తూరు వార్తలు

పుత్తూరు మున్సిపాలిటీకి వేలంతో ఆదాయం


మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న వేలం

పుత్తూరు అర్బన్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): పుత్తూరు మున్సిపాలిటీలో దినసరి కూరగాయలు మార్కెట్, ప్రైవేటు బస్టాండు, జంతు వధశాలను బహిరంగ వేలం నిర్వహించారు. మంగళవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో 2025-26 సంవత్సరానికి సంబంధించి జరిగిన వేలంలో నిరుడు కంటే ఎక్కువ ఆదాయం వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ మంజునాథ్ గౌడ తెలిపారు. దినసరి మార్కెట్‌ను ఆర్.మాధవనాయుడు రూ.21.21లక్షలకు దక్కించుకున్నాడు. ప్రైవేటు బస్టాండ్‌ను ధనంజయ నాయుడు రూ.15.75 లక్షలకు, జంతు వధశాలను జి.గోపీనాథ్ రూ.5.30 లక్షలకు దక్కించుకున్నారు. దినసరి మార్కెట్‌కు గత ఏడాది రూ.70 వేలు, ప్రైవేటు బస్టాండ్‌కు రూ.86 వేలు, జంతు వధశాలకు రూ.43 వేలు ఎక్కువగా ఆదాయం వచ్చిందని తెలిపారు.

నేడు గాయత్రి బ్రాహ్మణ భవన్ ప్రారంభం

పుత్తూరు అర్బన్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గాయత్రి దేవి బ్రాహ్మణ సంక్షేమ సమైక్య ఆధ్వర్యంలో ఈనెల 19న గాయత్రి బ్రాహ్మణ భవన్ ప్రారంభించనున్నట్టు సంఘం గౌరవాధ్యక్షుడు ఏ.రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 5 గంటలకు భవనాన్ని ప్రారంభిస్తామన్నారు. గణపతి పూజ, గోపూజ, నవగ్రహ పూజ, వేద ఆశీర్వాదాలు ఉంటాయన్నారు. అనంతరం 10 గంటలకు సీతారాముల కల్యాణ మహోత్సవం జరుతుందని తెలిపారు.

సేవలను మెరుగుపరచండి

నారాయణవనం, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): రోగులకు అందించే సేవలను మరింత మెరుగు పరుచుకోవాలని నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్(ఎన్‌క్యూఏఎస్) ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సిబ్బందికి సూచించింది. మంగళవారం మండలంలోని వీకేపాలెం సచివాలయం పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను ఎన్‌క్యూఏఎస్ ఆన్‌లైన్ ద్వారా తనిఖీ చేసింది. ఈ సందర్భంగా ఆరోగ్య మందిర్ సిబ్బందిని పలు ప్రశ్నలు వేసింది. ప్రజలకందించే సేవలను అడిగి తెలుసుకుంది. పిల్లలకు టీకాలు, వృద్ధులకు బీపీ, షుగర్ వ్యాధులకు అందిస్తున్న సేవలు, మహిళలకు కుటుంబ నియంత్రణ తదితరాలను అడిగి తెలుసుకుంది. డిస్ట్రిక్ట్ ఎన్‌క్యూఏఎస్ టీం మెంబర్ హరికృష్ణ, వైద్యుడు దర్శిరాజ్, హెల్త్ సూపర్‌వైజర్ వరలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీవల్లి, ఆరోగ్య మందిర్ సిబ్బంది పాల్గొన్నారు.

యోగ నరసింహుడి సేవలో ఎమ్మెల్యే


భానుప్రకాష్‌కు జ్ఞాపిక అందిస్తున్న ఆలయ నిర్వాహకులు

వడమాలపేట, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): అప్పలాయగుంటలోని సుదర్శన సహిత యోగ నరసింహ ఆలయ ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పాల్గొన్నారు. మంగళవారం ఆలయం సప్తమ వార్షికోత్సవం సందర్భంగా అగ్నిహోమం, యాగం నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గాలి భానుప్రకాష్‌ను ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి ధనంజయులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నమోదును వేగవంతం చేయండి


రైతు సేవా కేంద్రంలో నమోదు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ప్రసాదరావు

రేణిగుంట, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): రైతుల సంఖ్యను వేగవంతం చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ప్రసాదరావు అన్నారు. సోమవారం రాత్రి మండల పరిధిలోని శ్రీనివాస ఉద్దంతపురంలో రైతు పోర్టల్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు కార్డును అందించనున్నాయని చెప్పారు. ప్రతి రైతు గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా రైతు సేవా కేంద్రాల్లో ఆధార్ నెంబరు, పట్టాదారు పాస్ పుస్తకం, ఊరు పేరు, ఆధార్ లింక్ అయిన ఫోన్ నెంబరు వివరాలను నెలాఖరులోగా నమోదు చేసుకోవాలన్నారు. మొదటి విడత అనంతరం కౌలుదారులు, ఇతర రైతులకు నమోదు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో సునీల్‌కుమార్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బొజ్జల అనికారెడ్డి జన్మదిన వేడుకలు


విద్యార్థులతో కేక్ కట్ చేయిస్తున్న టీడీపీ నాయకులు

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి కుమార్తె అనికారెడ్డి జన్మదిన వేడుకలను శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి మాజీ సభ్యుడు కాసరం రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో కేక్ కట్ చేసి చాక్లెట్లను పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు వాకిచర్ల గురప్పశెట్టి, డీవీ నారాయణ, డిల్లీబాబు, వజ్రం కిషోర్, షేక్ జిలానీబాషా, రాకేష్, వివేక్, మహేష్‌తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ పటిష్ఠతకు కృషి

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 18(ఆంధ్ర జ్యోతి): నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పటిష్ఠతకు కృషి చేద్దామని నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదర్ రెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం తిరుపతి జిల్లా డీసీసీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం ఉంటుందన్నారు. భవిష్యత్తు కార్యక్రమాలపై చర్చించనున్నట్లు తెలిపారు. కలిందర్, కరీముల్లా, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బైక్ ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని హోలీక్రాస్ సర్కిల్ వద్ద జాతీయ రహదారి దాటుతున్న గుర్తు తెలియని వ్యక్తిని మోటరు సైకిల్ ఢీకొనడంతో మృతి చెందాడు. సూళ్లూరుపేట పరిసరాల్లో భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న వ్యక్తి రోడ్డు దాటుతుండగా బైక్ ఢీకొంది. తలకు బలమైన గాయం కావడంతో హైవే అంబులెన్స్‌లో క్షతగాత్రు డిని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉన్న సౌకర్యాలనూ వినియోగించుకోలేరా?

- నిరుపయోగంగా ఎక్స్‌రే మెషిన్, అంబులెన్స్
- వైద్యశాఖ నిర్లక్ష్యంతో రోగులపై అదనపు భారం


తాళాలు వేసి ఉన్న ఎక్స్ రే గది - దాతలు అందజేసిన ఎక్స్ రే మెషిన్



ఆస్పత్రి ప్రాంగణంలో చెట్ల కింద నిరుపయోగంగా ఉన్న అంబులెన్స్

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): డివిజన్ కేంద్రమైన సూళ్లూరుపేట ప్రభుత్వాస్పత్రి ఉన్న సౌకర్యాలనూ వినియోగించేకోలేని దుస్థితి నెలకొంది. వైద్యశాలలో సరిపడా వైద్యులు, సిబ్బంది ఉన్నా ఎక్స్ రే మెషిన్, అంబులెన్స్ నిరుపయోగంగా ఉన్నాయి. సూళ్లూరుపేట డివిజన్ కేంద్రమే కాక తమిళనాడు సరిహద్దు ప్రాంతం కావడంతో ఆస్పత్రిలో దాతలు ముందుకొచ్చి రూ.50 లక్షలు విలువ చేసే ఎక్స్ రే మెషిన్‌తో పాటు అవసరమైన వైద్య సామగ్రిని అందజేశారు. ఇది జరిగి ఐదేళ్ల గడుస్తున్నా నేటికీ వినియోగంలోకి తీసుకురాలేదు. అదే విధంగా శ్రీసిటీలో ఓ పరిశ్రమ రూ.30 లక్షల విలువ చేసే అంబులెన్స్‌ను అందజేసి రెండేళ్లు అవుతున్నా వినియోగించడంలేదు. తడ, సూళ్లూరుపేట, దొరవారిసత్రం మండలాల్లో జాతీయ రహదారి ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతుంటాయి. బాధితులను సూళ్లూరుపేట ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొస్తుంటారు. అయితే ఇక్కడ విలువైన వైద్య పరికరాలు, సామగ్రితో పాటు ఎక్స్ రే మెషిన్ వినియోగంలో లేకపోవడంతో బాధితులను తిరుపతి, నెల్లూరు, గూడూరుకు తీసుకెళ్లమని వైద్యులు సిఫార్సు చేస్తున్నారు. అంతదూరం వెళ్లేసరికి మార్గమధ్యంలో చాలామంది మృతి చెందిన ఘటనలు ఉన్నాయి.

తలుపులు తెరుచుకోని ఎక్స్‌రే గది

జాతీయ రహదారిలో తరచూ ప్రమాదాలు జరుగుతుండడంతో స్వర్ణటోల్ ప్లాజా యాజమాన్యం స్పందించింది. 2020 ఏప్రిల్‌లో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద గూడూరు, సూళ్లూరుపేట ఆస్పత్రులకు అధునాతన సాంకేతికతో కూడిన ఎక్స్ రే మెషిన్‌లను వితరణ చేసింది. గూడూరులో 2020 సెప్టెంబరులో వినియోగంలో తెచ్చారు. రోజుకు 50 నుంచి 70 వరకు ఎక్స్‌రేలు తీస్తున్నారు. అయితే సూళ్లూరుపేటలో ఎందుకనో ఐదేళ్ల నుంచి ఎక్స్ రే గదికి తాళాలు వేసి పెట్టారు. ఎక్స్ రే మెషిన్ పనిచేసేందుకు త్రీపేజ్ విద్యుత్ అవసరం. రెండేళ్ల క్రితం మున్సిపల్ సిబ్బంది త్రీపేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటు ఎక్స్ రే గదిలోకి వెలుతురు లేకుండా ఆధునీకరించారు. అయినా ఎక్స్ రే మెషిన్‌ను వినియోగించడం లేదు.

మూలకు చేరిన అంబులెన్స్

అత్యవసర సమయంలో రోగులను సూళ్లూరుపేట నుంచి తిరుపతి, నెల్లూరు, చెన్నై ప్రాంతాలకు తీసుకెళ్లాలంటే ప్రైవేట్ వాహనాలపై ఆధారపడాల్సి వస్తుండడంతో పేదలు ఇబ్బందులు పడేవారు. రెండేళ్ల కిందట ఈ విషయాన్ని గుర్తించిన శ్రీసిటీలో ఓ పరిశ్రమ రూ.30 విలువ చేసే అధునాతన వసతులతో కూడిన అంబులెన్స్‌ను ఆస్పత్రికి అందజేసింది. అప్పటి నుంచి అంబులెన్స్ ఆస్పత్రి ప్రాంగణంలోని చెట్ల కిందే ఉంది. పేదల కోసం లక్షల రూపాయల విలువ చేసే వైద్య సామగ్రిని దాతలు సమకూర్చినా వినియోగించుకోలేని దౌర్భాగ్యస్థితిలో సూళ్లూరుపేట ప్రభుత్వాస్పత్రిలో నెలకొంది. ఇప్పటికైనా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సూళ్లూరుపేట ప్రభుత్వాస్పత్రిలో ఎక్స్‌రే మెషిన్, అంబులెన్స్‌ను వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయండి


సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి షమ్మీపర్వీన్ సుల్తానాబేగం

గూడూరు, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): స్థానిక కోర్టు ఆవరణలో మార్చి 8వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్‌అదాలత్‌ను విజయ వంతం చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఏడవ అదనపు జిల్లా జడ్జి షమ్మీపర్వీన్ సుల్తానాబేగం అన్నారు. మంగళవారం స్థానిక కోర్టులో వివిధశాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో కేసులను త్వరితిన పరిష్కరించుకోవచ్చునన్నారు. దీని వల్ల ఖర్చులు, సమయం ఆదా అవుతాయన్నారు. లోక్‌అదాలత్‌పై కక్షిదారులకు అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకునేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు రాజేష్, బీవీ.సులోచనా రాణి, శంకరయ్య, ఏపీపీ లక్ష్మీనారాయణ, భాస్కర్‌రావు, డీఎస్పీ గీతాకుమారి, వివిధశాఖల అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

బలహీన వర్గాల అభివృద్ధే టీడీపీ ధ్యేయం: విజయశ్రీ


మహిళలకు విద్యుత్ మీటర్లను అందజేస్తున్న ఎమ్మెల్యే విజయశ్రీ

నాయుడుపేట టౌన్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే టీడీపీ ధ్యేయమని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. మంగళవారం రాత్రి నాయుడుపేట పట్టణంలోని పొగగొట్టంకాలనీలో మహిళలకు విద్యుత్ మీటర్లను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలో కొంతమంది మహిళలు విద్యుత్ మీటర్లకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ రెండేళ్లుగా మంజూరు చేయలేదన్నారు. ఈ విషయమై ఇటీవల కాలనీ మహిళలు తనకు వినతిపత్రం అందజేయడంతో విద్యుత్ అధికారులతో చర్చించి మీటర్లను మంజూరు చేశామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి, రఫీ, నెలవల రాజేష్, గంగాప్రసాద్, సుబ్బారావు, నారాయణ, రవి, చిగురువాడ అశోక్, బాబు, దాసరి వెంకటేశ్వర్లు, జనసేన నేత ఉయ్యాల ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన కమిషనర్



వెంకటగిరిటౌన్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): వెంకటగిరి మున్సిపల్ కమిషనర్ జి.వెంకట రామిరెడ్డి మంగళవారం కలెక్టర్ వెంకటేశ్వర్‌ను మర్యాద పూర్వ కంగా కలిశారు. మున్సిపాలిటీలో సమస్యలపై చర్చించారు. పట్టణాభివృద్ధికి కృషి చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.

స్వచ్ఛాంధ్రపై విస్తృత ప్రచారం


ప్రతిజ్ఞ చేస్తున్న డాక్టర్ రూప, వైద్య సిబ్బంది

కోట, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ప్రాధాన్యం గురించి విస్తతంగా ప్రచారం చేయాలని కోట ప్రభుత్వాస్పత్రి వైద్యాధికారిణి రూప అన్నారు. మంగళవారం ఆస్పత్రిలో డాక్టర్ రూప ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారులు, సిబ్బంది చీపుర్లు చేతపట్టి ఆస్పత్రి ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. డ్రైనేజీ కాలువల్లో బ్లీచింగ్ చల్లారు. ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేశారు. పరిసరాల శుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ జోమ్ ప్రియరావు, డాక్టర్ రమేష్‌చంద్ర, డాక్టర్ గీత, డాక్టర్ పృథ్వీ, డాక్టర్ హర్షద్ పాల్గొన్నారు.

పాఠశాల విలీనం వద్దు

కోట, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): కోట పంచాయతీ పరిధిలోని నార్త్ గిరిజన కాలనీలోని ప్రాథమిక పాఠశాల 3, 4, 5 తరగతులను జరుగుమల్లి ప్రాథమిక పాఠశాలలో విలీనం చేయడాన్ని నిరసిస్తూ ఎంపీటీసీ దారా సురేష్ ఆధ్వర్యంలో గిరిజనులు మంగళవారం ప్రభుత్వ కార్యాలయాల ఎదుట నిరసన తెలిపారు. ఎంపీడీవో వేణు, తహసీల్దారు జయజయరావు, ఎంఈవో మస్తానయ్యకు వినతిపత్రాలు అందజేసి విలీనాన్ని ఆపాలని విజ్ఞప్తి చేశారు. నార్త్‌గిరిజన కాలనీ నుంచి జరుగుమల్లి పాఠశాలకు వెళ్లాలంటే ఒకటిన్నర కిలోమీటరు దూరం రోడ్డుపై నడిచి వెళ్లాల్సి ఉంటుందని, దీనివల్ల విద్యార్థులు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు.


ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న గిరిజనులు

పేదలందరికీ ఇళ్లు: విజయశ్రీ

దొరవారిసత్రం, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయం మేరకు నియోజకవర్గంలో పేదల సొంతింటి కల నెరవేరేలా ఇళ్లు నిర్మింపజేయాలని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో గృహనిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇల్లు లేని వారందరినీ గుర్తించి సచివాలయాల్లో దరఖాస్తు చేయించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో చాలీచాలని స్థలం కేటాయించడంతో పాటు ఇళ్ల నిర్మాణానికి సహకరించలేదన్నారు. కూటమి ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇంటి స్థలం కేటాయింపుతో లబ్ధిదారులు అనువైన గృహాన్ని నిర్మించుకొనే సౌకర్యం కల్పిస్తోందన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ దువ్వూరు గోపాలరెడ్డి, తహసీల్దార్ శైలా కుమారి, తడ, దొరవారిసత్రం, ఓజిలి మండలాల టీడీపీ అధ్యక్షులు కామిరెడ్డి మురళీరెడ్డి, శ్రీనివాసులు నాయుడు, విజయకుమార్ నాయుడు, గృహనిర్మాణశాఖ అధికారులు పాల్గొన్నారు.

7వ వార్డులో కమిషనర్ పర్యటన


ఇందిరానగర్‌లో స్థానికులతో మాట్లాడుతున్న కమిషనర్ చిన్నయ్య

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట పట్టణంలోని 7వ వార్డు ఇందిరానగర్‌లో మున్సిపల్ కమిషనర్ చిన్నయ్య మంగళవారం పర్యటించారు. అధికారులతో కలిసి డ్రైనేజి కాలువలు, వీధి లైట్లను పరిశీలించారు. ప్రజలను సమస్యలడిగి తెలుసుకొన్నారు. మురుగు కాలువల్లో వ్యర్థాలను తొలగించాలని, అన్నిచోట్ల వీధి లైట్లు వెలిగేలా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో టీడీపీ నేత రవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటగిరిని కప్పేసిన పొగమంచు



వెంకటగిరి టౌన్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): వెంకటగిరి పట్టణాన్ని మంగళవారం దట్టమైన పొగమంచు కప్పేసింది. ఉదయం 5గంటల వరకు మంచు వీడకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వాహనదారులు లైట్లు వేసుకుని ప్రయాణించారు.

పోలీసు బందోబస్తు నడుమ క్వారీ పనులు


క్వారీ సమీపంలో పోలీసు వాహనం

ఓజిలి, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ఓజిలి మండలం ఆరిమేనిపాడు వద్ద గ్రావెల్ క్వారీ పనులు మంగళవారం తిరిగి ప్రారంభమయ్యాయి. ఇక్కడ గ్రావెల్ క్వారీ కోసం కొండ పరంబోకు భూములను లీజుకు ఇవ్వడాన్ని గ్రామస్తులు వ్యతిరేకిస్తున్నారు. కొన్ని రోజుల కిందట క్వారీ పనులు చేపట్టినా స్థానికులు అడ్డుకోవడంతో ఆపేశారు. గతంలో జరిగిన అభిప్రాయ సేకరణలో గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేసినా అధికారులు ఇతర గ్రామాల వారి నుంచి సంతకాలు క్వారీకి అనుమతిచ్చినట్లు ఆరిమేనిపాడువాసులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అంశాలతో ఆరిమేనిపాడు గ్రామస్తులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఈనెల 24న కోర్టులో విచారణ జరగనుంది. ఈ క్రమంలో లీజుదారులు తమకు అనుమతులు ఉన్నా గ్రామస్తులు అడ్డుకుంటున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం మంగళవారం నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వర రావు, ఓజిలి ఎస్ఐ స్వప్న క్వారీని పరిశీలించారు. క్వారీ నిర్వాహకులకు అన్ని అనుమతులు ఉన్నాయని, ఎవరైనా పనులను అడ్డుకుంటే కేసులు నమదు చేస్తామని గ్రామస్తులను ఎస్ఐ హెచ్చరించారు. క్వారీ వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ప్రజలను కొల్లగొట్టే బడ్జెట్: వామపక్షాలు

గూడూరు, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశప్రజలను కొల్లగొట్టేలా ఉందని వామపక్ష నాయకులు విమర్శించారు. మంగళవారం స్థానిక టవర్‌క్లాక్ కేంద్రం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో బడ్జెట్ వ్యతిరేకంగా కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్య ప్రజలను కొల్లగొట్టి కార్పొరేట్ శక్తులకు సంపదను సమకూర్చేవిధంగా ఉందన్నారు. గత నాలుగేళ్లగా విశాఖ ఉక్కుపై పోరాడుతున్న బడ్జెట్‌లో దీని ఊసే లేదన్నారు. పోలవరం ప్రాజెక్టు, రాజధాని నిర్మాణం తదితర అంశాలకు ప్రాధాన్యం ఇవ్వలేదన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న ఏ హామీకి పూర్తిస్థాయిలో కేటాయింపులు లేకపోవడం దురదృష్టకరమన్నారు. అనంతరం పట్టణంలోని పలు కూడళ్లలో బడ్జెట్‌కు వ్యతిరేకంగా కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వామపక్ష నాయకులు శివకుమార్, వెంట్రామిరెడ్డి, రమణయ్య, సురేష్, కాలేషా, శశికుమార్, చంద్రయ్య, ప్రసాద్, ప్రసన్న, ముత్యాలయ్య పాల్గొన్నారు.

నేదురుమల్లి జయంతి రోజున సేవా కార్యక్రమాలు


కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి

కోట, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని విద్యానగర్‌లో గల నేదురుమల్లి సుబ్బరామిరెడ్డి కళాభవన్‌లో ఈనెల 20న మాజీ సీఎం నేదురుమల్లి జనార్దనరెడ్డి జయంతిని పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎన్‌బీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కళాశాలలో డైరెక్టర్‌తో పాటు ఆయా విభాగాధిపతులు మీడియాతో మాట్లాడారు. నేదురుమల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20న రక్తదాన శిబిరం నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే వాకాడు, విద్యానగర్‌లో ఆర్‌వో వాటర్‌ప్లాంట్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే వెంకటగిరిలో వాటర్ ట్యాంకర్లు, అంబులెన్స్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రవీంద్రారెడ్డి, విభాగాధిపతులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకం


తాజుద్దీన్‌ను సన్మానిస్తున్న న్యాయవాదులు

గూడూరు, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకమని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్‌రావు అన్నారు. జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడిగా ఎంపికైన అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు తాజుద్దీన్‌ను మంగళవారం స్థానిక కుమ్మరవీధిలో పలువురు సన్మానించారు. అబ్బిరాజు, మనోజ్‌కుమార్, వంశీ, కార్తీక్, చైతన్య, నరసింహస్వామి, గోవిందనాయక్, జిలానీబాషా పాల్గొన్నారు.

మూడు రోజులు గూడూరు వరకే పినాకిని

పెరంబూర్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): చెన్నై డివిజన్ పరిధిలోని రైలు మార్గాల్లో మరమ్మతుల కారణంగా పినాకినీ ఎక్స్‌ప్రెస్ గూడూరు వరకు మాత్రమే నడుస్తుందని దక్షిణ రైల్వే ఒక ప్రకటనలో తెలిపింది. ఆ ప్రకారం, నెం.12711 విజయవాడ- చెన్నై సెంట్రల్ పినాకినీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24,27, మార్చి 1వ తేదీల్లో చెన్నై సెంట్రల్‌కు బదులుగా గూడూరు వరకు మాత్రమే నడపనున్నారు. మరుమార్గంలో నెం.12712 చెన్నై సెంట్రల్-విజయవాడ పినాకినీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24,27, మార్చి 1వ తేదీల్లో చెన్నై సెంట్రల్‌కు బదులుగా సాయంత్రం 4.15 గంటలకు గూడూరు నుంచి బయల్దేరుతుందని అధికారులు తెలిపారు.

పరుగులు పెడుతున్న అభివృద్ధి పనులు

రూపురేఖలు మారుతున్న ముక్కంటి ఆలయ పరిసరాలు



సన్నిధివీధిలో కొత్తగా వేసిన డివైడర్ - రాజగోపురం ఉత్తరం పక్కన నిర్మించిన సిమెంటు రోడ్డు - దక్షిణం పక్కన విస్తరించిన రోడ్డు - జలవినాయక ఆలయం వద్ద విస్తరించిన రోడ్డు

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో శ్రీకాళహస్తీశ్వరాలయ పరిసరాలు రూపురేఖలు మారుతున్నాయి. అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయి. శ్రీకాళహస్తిలో గత ఐదేళ్ల వైసీపీ పాలనతో అభివృద్ధి అన్న ఊసే లేకుండా పోయిన విషయం తెలిసిందే. ముక్కంటి ఆలయాన్ని మంత్రిగా బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో ఎంతగానో అభివృద్ధి చేశారన్న విషయాన్ని ప్రత్యర్థులు సైతం ప్రశంసిస్తుంటారు. ఆ తరువాత గత వైసీపీ పాలనలో ముక్కంటి ఆలయ పరిసరాలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారాయి. 8 నెలల క్రితం కూటమి అభ్యర్థి సుధీర్ తండ్రి తరహాలో అభివృద్ధి చేస్తానన్న నినాదంతో భారీ మెజార్టీతో గెలిచారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముక్కంటి పరిసరాల సుందరీకరణకు ఎమ్మెల్యే నెల రోజుల క్రితం శ్రీకారం చుట్టారు. శరవేగంగా పలు అభివృద్ధి పనులతో ఆలయ పరిసరాల్లో సుదీర్ఘకాలంగా వెంటాడుతున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారు. ఇందులో భాగంగా రాజగోపురం ఉత్తరం వైపు కొత్తగా 35 అడుగుల సిమెంటు రోడ్డును సుమారు 150 మీటర్ల పొడవున నిర్మించారు. దీంతో భిక్షాల గాలిగోపురం నుంచి దిగువ సన్నిధివీధికి వాహనాల మళ్లింపు సులభంగా మారింది. ఇక రాజగోపురం ఉత్తరం వైపు భారీ వాహనాలు రాకపోకలు సాగించేందుకు కేవలం 20 అడుగులతో రోడ్డు ఉండేది. దాన్ని 40 అడుగులకు విస్తరించారు. ఆలయానికి ఆనుకుని సన్నిధివీధిలో రాములవారి మందిరం నుంచి జలవినాయక కూడలి వరకు పది అడుగుల రోడ్డును కొత్తగా విస్తరించారు. ఇక ఆలయం వద్ద ప్రధాన ట్రాఫిక్ సమస్యగా నిలుస్తున్న జలవినాయక కూడలి నుంచి 4వ గేటు వరకు కేవలం 20 అడుగుల రోడ్డు మాత్రమే ఉండేది. దాన్ని 40 అడుగులతో విస్తరించడంతో పాటు శాశ్వత మురుగునీటి కాలువను కూడా నిర్మించారు. ఇక దిగువ సన్నిధివీధిలో రాములవారి మందిరం నుంచి రామసేతు వంతెన వరకు ఇటీవల పదిరోజుల వ్యవధిలో కొత్త డివైడర్‌ను ఏర్పాటు చేశారు. యుద్ధ ప్రాతిపదికన ఆలయ పరిసరాల్లో నెలరోజుల్లోనే ఇంతటి అభివృద్ధి కార్యక్రమాలు జరగడంపై స్థానికులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

శివయ్యా... జర జాగ్రత్త!

సిబ్బంది నిర్వాకంతో దిగజారుతున్న ఆలయ ప్రతిష్ఠ



పల్లికొండేశ్వరాలయం

నాగలాపురం, ఫిబ్రవరి 18, (ఆంధ్రజ్యోతి): ప్రదోష క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన ప్రముఖ పల్లికొండేశ్వరాలయంలో ఆలయ ప్రతిష్ఠను దిగజార్చేందుకు అక్కడి సేవకులే బయట వ్యక్తులతో చేతులు కలిపినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఆలయానికి సంబంధించి కొంతకాలంగా ఇక్కడ జరిగే ఏ చిన్న కార్యక్రమంలోనైనా మంచిని వదిలి చిన్న తప్పులను వెతికి మరీ బయట వాళ్లకు తెలియజేసి గోరంతను కొండంత చేస్తున్నారు. ఇటీవల ఆలయంలోకి వచ్చిన ఒప్పంద ఉద్యోగులు కొందరు ఈ పనికి పూనుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఒప్పంద ఉద్యోగుల్లో ఒకరు గతంలో తమతో వెట్టి చాకిరి చేయిస్తున్నారంటూ బయట వ్యక్తుల ద్వారా సామాజిక మాధ్యమాల్లో ఫొటోలను విడుదల చేశారు. ఇది అప్పట్లో వైరల్‌గా మారింది. అంతేకాకుండా తాను ఓ ప్రజాప్రతినిధికి బంధువంటూ ఆలయంలోని ఉన్నతాధికారులను లెక్క చేయకుండా పెత్తనం చెలాయిస్తున్నాడు. అదేవిధంగా కొనేళ్లుగా ఆలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న ఉద్యోగి అన్నీ తన కనుసన్నల్లోనే నిర్వహిస్తున్నట్లు, అక్రమాలకు పాల్పడుతున్నట్లు వారం రోజులు మునుపు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు వెలువడ్డాయి. దీనిపై ఆగ్రహించిన ఆలయ ఈవో లత వెనుకడుగు వేయకుండా పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని ఇటీవల జరిగిన విలేకరుల సమావేశంలో కూడా ప్రస్తావించారు. అంతేగాక ఆలయానికి సంబంధించి గతంలో కూడా మరో రెండు మూడు ఘటనలను ఈ ఒప్పంద ఉద్యోగులు బయట వ్యక్తులకు ఫొటోలను విడుదల చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు చేస్తూ పబ్బం గడుపుతున్నారు. భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న ఆలయ ప్రతిష్ఠను దిగజార్చడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరిపై నిఘా ఉంచి ఆలయ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

మహాశివరాత్రికి పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టండి

దేవదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ



ఏర్పాట్లను పరిశీలిస్తున్న దేవదాయ ధర్మాదాయ ప్రిన్సిపల్ సెక్రటరీ వినయ్‌చంద్

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): మహా శివరాత్రి ఉత్సవాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టాలని దేవదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వినయ్‌చంద్ సూచించారు. మంగళవారం ఆయన జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఈనెల 21 నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి ఏర్పాట్లు పరిశీలించారు. ఆలయంలో భక్తులు ప్రవేశించే, వెలుపలకు వచ్చే క్యూలైన్లను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దర్శనం కల్పించాలన్నారు. అంతకుముందు ఈవో బాపిరెడ్డి, వేదపండితులు వినయ్‌చంద్‌కు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధి వద్ద వేదపండితులు ఆయన్ను ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి, ఈఈ మురళి, ఏఈవో లోకేష్, ప్రోటోకాల్ ఏఈవో విద్యాసాగర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



పవిత్ర జలాలను తీసుకెళ్తున్న అర్చకులు

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని తొండమానుపురంలో కొలువై ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈనెల 25వ తేదీ నుంచి ఆలయంలో బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొపి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. అనంతరం ఉదయం 10గంటలకు అర్చకులు, అధికారులు ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి, ధ్వజస్తంభం తదితరాలను శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర మిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ అంజనేయరాజు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్‌రెడ్డి, అర్చకులు రమణాచార్యులు, బాబు, కృష్ణ, జయకుమార్, గోపి, మాధవాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కిచెన్ గార్డెన్ పరిశీలన

బుచ్చినాయుడుకండ్రిగ, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యూట్రిషన్ కిచెన్ గార్డెన్‌లో భాగంగా పెంచుతున్న గోంగూర, సిర్రాకు, చిక్కుళ్లు తదితర పంటలను ఎంఈవో మునిసుబ్రమణ్యం పరిశీలించారు. పాఠశాల ఆవరణలో కూరగాయులు సాగు చేయడం వలన విద్యార్థుల మధ్యాహ్న భోజనంలో వాటిని వాడుకోవచ్చని ఆయన తెలిపారు. హెచ్‌ఎం రమణయ్య పాల్గొన్నారు.

జ్ఞానజ్యోతి శిక్షణ ప్రారంభం

బుచ్చినాయుడుకండ్రిగ, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కార్యకర్తలకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జ్ఞానజ్యోతి పీపీ-1, పీపీ-2లపై మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని ఎంఈవోలు రవీంద్రనాథ్, మునిసుబ్రమణ్యం ప్రారంభించారు. ఈ శిక్షణ ఆరు రోజుల పాటు జరుగుతుందన్నారు. విద్యార్థుల బోధనా పద్ధతులపై శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్పీలు పవిత్ర, రమేష్, శివశంకర్, సూపర్‌వైజర్ యమున తదితరులు పాల్గొన్నారు.

నేడు రుణాలకు ఇంటర్వ్యూలు

బుచ్చినాయుడుకండ్రిగ, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) మండలంలో స్వయం ఉపాధి రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం బ్యాంకు అధికారుల సమక్షంలో ఇంటర్వ్యూలు జరుగుతాయని ఎంపీడీవో త్రివిక్రమ్‌రావు తెలిపారు. అభ్యర్థులందరు ఆన్‌లైన్‌లో పొందుపరిచిన అప్లికేషన్లు, ఒరిజనల్ కుల ధృవీకరణ పత్రాలు, ఆధార్, రేషన్ కార్డులతో పాటు బ్యాంకు ఖాతా పుస్తకం తీసుకురావాలని తెలిపారు.

కారు ఢీకొని ఒకరికి గాయాలు

నాగలాపురం, ఫిబ్రవరి 18, (ఆంధ్రజ్యోతి): మండలంలోని వినోభానగర్ వద్ద కారు ఢీకొని ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. మంగళవారం సాయంత్రం సత్యవేడు నుంచి పుత్తూరుకి కారు వెళుతోంది. మార్గమధ్యంలో వినోభానగర్ వద్ద ద్విచక్ర వాహనంలో ఎదురుగా వస్తున్న నాగలాపురం తూర్పు దళిత వాడకు చెందిన ఎంజీ రామచంద్రన్(65)ను ఢీకొనింది. దీంతో రామచంద్రన్‌కు తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రుడిని నాగలాపురం ప్రభుత్వాస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతికి తరలించారు. దీనిపై క్షతగాత్రుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఫోర్టిఫైడ్ రైస్‌తో ఆరోగ్యానికి మేలు



సత్యవేడు, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ఫోర్టిఫైడ్ బియ్యంతో పిల్లలకు బలవర్ధకమైన పోషకాలు అందుతాయని విజయ వాహిని చారిటబుల్ ట్రస్ట్ న్యూట్రిషన్ ప్రోగ్రాం అసోసియేట్ సుప్రియ పేర్కొన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం వంట కార్మికులకు ఫోర్టిఫైడ్ బియ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బియ్యాన్ని కడిగే సమయంలో నీటిలో తేలే బియ్యం గింజలను బయట పడవేయకూడదని తెలిపారు. ఆ బియ్యాన్ని మామూలు బియ్యంతో కలిపి వండాలని సూచించారు. నీటిలో తేలే బియ్యంలో ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి12 వంటి మైక్రో న్యూట్రియెంట్లు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం భారతి పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా సచివాలయ ఆవరణ శుభ్రం



కేవీబీపురం, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓళ్లూరు సచివాలయ ఆవరణాన్ని సర్పంచ్ సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం సిబ్బంది స్వచ్ఛందంగా శుభ్రం చేశారు. పిచ్చిమొక్కలు, కంప చెట్లను తొలగించారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలను నాటారు.

సూర్య ఘర్ యోజనను సద్వినియోగం చేసుకోండి

సత్యవేడు, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): పీఎం సూర్య ఘర్ యోజన పథకంతో సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకుని విద్యుత్ బిల్లులను ఆదా చేసుకోవచ్చని ఎంపీడీవో చంద్రశేఖర్ కోరారు. మంగళవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో వెలుగు ఏపీఎం డాంగే యాదవ్ ఆధ్వర్యంలో సంఘమిత్రల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... కిలోవాట్ సోలార్ రూఫ్ టాప్‌కు రూ.30 వేలు, రెండు కిలోవాట్లకు రూ.78 వేలు రాయితీ వస్తుందని తెలిపారు. ఎంఈవో రవి, వెలుగు కోఆర్డినేటర్లు పళణి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుడిని మంగళవారం నెల్లూరు జిల్లా కొవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దర్శించుకున్నారు. ఈవో బాపిరెడ్డి, వేదపండితులు ఆమెకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయుడి సన్నిధిలో వేదపండితులు ఆశీర్వదించిస్వామి జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.

మౌజన్లు, ఇమామ్‌లకు గౌరవవేతనంపై హర్షం

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): మౌజన్లు, ఇమామ్‌లకు ఆరునెలలకు గౌరవ వేతనం చెల్లించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ముస్లింలు హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ నాయకుడు షాకీరాలీ మాట్లాడుతూ రంజాన్ నెల ప్రారంభం అవుతున్న సందర్భంగా ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇమామ్, మౌజన్లకు ఎలాంటి జీతాలు ఇవ్వలేదని తెలిపారు. ఎన్నికల హామీ మేరకు సీఎం చంద్రబాబు ఆరు నెలలకు గౌరవ వేతనం విడుదల చేయడం హర్షణీయమన్నారు. మంత్రి లోకేశ్‌కు, మైనార్టీ శాఖ మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్‌కు, ఎమ్మెల్యే సుధీర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పల్లికొండేశ్వరాలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

మూషిక వాహనంపై పరమశివుడి దివ్యస్వరూపం



బ్రహ్మోత్సవాల సందర్భంగా పొన్నియమ్మకు పాలాభిషేకం - మూషిక వాహనంపై స్వామిఅమ్మవార్లు- వాహన సేవ ముందు సాంస్కృతిక కార్యక్రమం

నాగలాపురం, ఫిబ్రవరి 18, (ఆంధ్రజ్యోతి): సురుటుపల్లె పల్లికొండేశ్వరాలయంలో మహ శివరాత్రి బ్రహ్మోత్సవాలు మంగళవారం స్థానిక గ్రామ దేవత పొన్నియమ్మ పూజలతో ప్రారంభించారు. ఉదయం 7గంటల ప్రాంతంలో పొన్నియమ్మ ఆలయంలో అమ్మవారికి పల్లికొండేశ్వర ఆలయ ప్రధాన అర్చకుడు కార్తికేశన్ గురుక్కల్ పంచామృతాలతో అభిషేకాలు చేసి దీప ధూప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం అమ్మవారిని పట్టు వస్త్రాలతో, వివిధ పుష్పాలతో దివ్యాంగ సుందరంగా ముస్తాబు చేసి నక్షత్ర హారతి, కుంభ హారతి, నక్షత్ర హారతులు చేపట్టారు. తదనంతరం పల్లికొండేశ్వరుడి ఆలయానికి చేరుకుని ప్రదోష మండపంలో విఘ్నేశ్వర స్వామికి అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. రాత్రి సర్వమంగళా దేవి సమేత వాల్మీకేశ్వర స్వామి వార్లను పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలతో అలంకరించి మూషిక వాహనంపై అధిష్టింపజేసి దీపారాధన చేపట్టఆరు. అనంతరం మంగళవాయిద్యాలు, భజన బృందాలు, కోలాటాలు, బాణ సంచా పేలుళ్ల నడుమ అత్యంత వైభవంగా తిరువీధి ఉత్సవం నిర్వహించారు. ఈ పూజలకు సురుటుపల్లె గ్రామ ప్రజలు ఉభయదారులుగా వ్యవహరించారు. పూజా కార్యక్రమాలను ఆలయ ఈవో లత నేతృత్వంలో సిబ్బంది పర్యవేక్షించారు.

జనసేనలో చేరికలు



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): తొట్టంబేడు మండలం కాసరం పంచాయతీకి చెందిన 50 కుటుంబాల వారు మంగళవారం జనసేనలో చేరారు. శ్రీకాళహస్తి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి కోట వినుత వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పంచాయతీల్లో చేస్తున్న అభివృద్ధిని చూసి చేరినట్లు తెలిపారు.

8వ పే కమిషన్ వేతన కమిటీని ప్రకటించాలి

సీఆర్ఎస్ కార్మికుల డిమాండ్



సీఆర్ఎస్ మెయిన్ గేటు ముందు దీక్షలో రైల్వే కార్మికులు

రేణిగుంట, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): తమకు కేంద్రప్రభుత్వం 8వ పే కమిషన్ వేతన కమిటీని వెంటనే ప్రకటించాలని సీఆర్ఎస్ మజ్దూర్ యూనియన్ నాయకులు, కార్మికులు మెరుపు సమ్మెకు దిగారు. మంగళవారం ఉదయం నుంచి రిపేర్ షాప్ ప్రధాన ద్వారం వద్ద సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ శంకర్‌రావు పిలుపు మేరకు కార్మికులు ఒక రోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బ్రాంచ్ చైర్మన్ సదాశివరెడ్డి, యూనియన్ సెక్రటరీ బాబు మాట్లాడుతూ కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కోవిడ్ కాలంలో నిలిపివేసిన 18 నెలల డీఏ అరియర్స్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. సీఆర్ఎస్‌లో పెరుగుతున్న ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని, హెచ్‌ఆర్ఏను 20 శాతానికి పెంచాలని, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ ఒక్క రోజు సమ్మెకు ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం హాజరయ్యారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత



చెక్కు అందిస్తున్న టీడీపీ నాయకులు

కేవీబీపురం, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన గురవయ్య భార్య కాంతమ్మ అనారోగ్యంతో ఆస్పత్రిలో వైద్యం పొందుతోంది. విషయం తెలుసుకున్న తిరుపతి జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో బాధిత కుటుంబానికి టీడీపీ మండల అధ్యక్షుడు రామాంజులు నాయుడు, తిరుపతి పార్లమెంట్ తెలుగురైతు అధ్యక్షుడు గోపీనాథరెడ్డి మంగళవారం బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.1,02,972 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటయ్య, వాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా సామాజిక తనిఖీ గ్రామసభ



సభలో మాట్లాడుతున్న పీడీ శ్రీనివాస ప్రసాద్

పిచ్చాటూరు, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ గ్రామసభ ప్రశాంతంగా జరిగింది. 2023-24 ఏడాదిలో జరిగిన 5,120 పనులకు రూ.7.40 కోట్లు చెల్లించారు. ఇందులో రూ.4వేలను ఉపాధి హామీ అసిస్టెంట్ల నుంచి రికవరీ చేశారు. ఉపాధిహామీ సామాజిక తనిఖీ కోసం డీఆర్పీ, ఎస్సార్పీలకు రూ. 50 వేలు ప్రభుత్వం చెల్లించింది. ఎక్కడా అవినీతి జరగలేదని నిర్ధారించారు. దీని పలువురు ప్రశ్నించగా ఆధునిక సాంకేతికత వినియోగించి కొలతలు, ఇతరాత్రా చిన్నపాటి తేడాలు రాకుండా పనలు చేపట్టినట్లు అధికారులు సమర్థించుకున్నారు. కార్యక్రమంలో ఉపాధిహామీ పీడీ శ్రీనివాసప్రసాద్, ఎంపీడీవో మహ్మద్‌రఫి, విజిలెన్స్ అధికారి శివయ్య, ఏపీడీ సరిత, ఏపీవో నాగభూషణమ్మ, ఏపీ డీసీసీ చంద్రశేఖర్‌రాజు, డీఆర్పీ రవి, ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ భద్రతా మాసోత్సవం



ఆవుకు రేడియం బెల్టు కడుతున్న నిరీషా

శ్రీసిటీ, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): జాతీయ భద్రతా మాసోత్సవంలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నివారించడానికి, రోడ్లపై సంచరించే పశువులను సంరక్షించడానికి శ్రీసిటీలోని అకార్డ్ స్కూల్ వినూత్న ప్రచార కార్యక్రమం చేపట్టింది. విద్యార్థులు పశువులకు రేడియం రిఫ్లెక్టివ్ కాలర్ బెల్టులను కట్టారు. రాత్రి సమయంలో పశువులకు కట్టిన రేడియం బెల్టుల కారణంగా వాహనాలు ఢీకొనే ప్రమాదాలు తగ్గుతాయి. పాఠశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీసిటీ డైరెక్టర్ (సీఎస్సార్) నిరీషా సన్నారెడ్డి, అకార్డ్ ప్రిన్సిపాల్ బృందా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరీషా సన్నారెడ్డి మాట్లాడుతూ... రేడియం రిఫ్లెక్టివ్ కాలర్ బెల్టులతో అటు వాహనదారులకు, ఇటు పశువుల భద్రతకు ఎంతగానో ఉపయోగ పడుతుందని పేర్కొంటూ పాఠశాల యాజమాన్య కృషిని ప్రశంసించారు.